ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
మంగళవారం 25-08-2026 పేజీలు : 16

గిరిజన ఆశ్రమ పాఠశాలలో చైర్‌పర్సన్

# ఆకస్మిక తనిఖీ

- మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని విద్యార్థుల ఫిర్యాదు
- పాఠశాల ఆవరణలో చెత్తపై ప్రిన్సిపాల్‌పై ఆగ్రహం

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), ఆగస్టు 24 : కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని జేపీ నగర్ వద్ద ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలను సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

13 పేజీలో...

# కొల్లాపూర్ రోడ్ల రూపురేఖలు మారుస్తాం

- శిలాఫలక శంకుస్థాపన కార్యక్రమంలో

## మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి, ఎంపీ మల్లు రవి !

కొల్లాపూర్/పెంట్లవెల్లి, ఆగస్టు 24: (విజన్ ఆంధ్ర) : రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి కలిసి కొల్లాపూర్ నియోజకవర్గంలో ఒక విజయవంతమైన పర్యటన నిర్వహించారు. నియోజకవర్గ రహదారుల మరమ్మత్తులకు మొత్తం రూ.300 కోట్లు నిల్వ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో ఆ నిధుల శిలాఫలకాలకు భూమిపూజ కార్యక్రమాన్ని కొల్లాపూర్ నియోజక వర్గ మండలాల ప్రాంతలలో మంత్రులు నిర్వాహించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ,ఈ మొదటి దశలో విడుదల చేసిన రూ.300 కోట్ల ద్వారా అన్ని మండల కేంద్రాల రోడ్ల సమస్యలను దశలవారీగా పరిష్కరించి, స్థానిక రవాణా సేవలను బలోపేతం చేస్తే రైతు మార్కెటింగ్, వస్తు సరఫరా వేగమెరుగుకుని ప్రయాణ సమయం తగ్గుతుందని చెప్పారు. భవిష్యత్తులో నియోజకవర్గానికి మరింత భారీ నిధులు కేటాయిస్తామని కూడా మంత్రి కోమటిరెడ్డి హామీ ఇచ్చారు. దీంతో పాటు మరో దశలో పెంట్లవెల్లి మండలానికి అదనంగా రూ.300 కోట్లు కేటాయించబోయామని, వాటిలో పెంట్లవెల్లి మండలం కోసం రూ.171.75 కోట్ల అంచనాతో ఏడురహదారుల అభివృద్ధి పనుల భూమిపూజ ను మంత్రులు నిర్వహించారు. అభివృద్ధి పనులకు ఎంపికైన రహదారులు

ఇవే:

పెంట్లవెల్లి–వనపర్తి, పెంట్లవెల్లి–శ్రీరంగాపూర్, పెద్దకార్పాముల–అంబట్పల్లి

రాజాపూర్–ఎదుల, కొల్లాపూర్–లింగాల, తీగలవల్లి–ఎదుల, షనాయిలపల్లి–గౌరెడ్డిపల్లి

ఆధికారుల ప్రకారం, ఈ రహదారుల విస్తరణ, పునర్నిర్మాణం ద్వారా భారీ వర్షాకాలంలో కూడా రవాణా స్థిరత్వం ఏర్పడుతుంది అని,వాహనాల ప్రయాణ సమయం తగ్గడం వలన వ్యాపారం, వ్యవసాయ సరఫరాలు వేగవంతమవుతాయని, సమీప గ్రామాలు, మండల కేంద్రాలు మరియు ప్రధాన పట్టణాలతో సంబంధాలు మెరుగుపడతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులతో పాటు జిల్లా కలెక్టర్ హెమంత్ కేశవ్ పటేల్, వివిధ శాఖల అధికారులు, పోలీసులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# హుస్నాబాద్‌లో 250 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

- పనులను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్



6 పేజీలో...

# జాతీయ రహదారి వెంబడి సర్వీస్ రోడ్డు



- ఫ్లైఓవర్ పనులు ప్రారంభించాలి
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కీ వినతిపత్రం అందజేసిన చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్

పెబ్బేరు ఆగస్ట్ 24 ( విజన్ ఆంధ్ర) : జాతీయ రహదారి (ఎన్ హెచ్ –44) వెంబడి పెబ్బేరు పరిధిలో సర్వీస్ రోడ్డు నిర్మాణంతో పాటు కొత్తకోట బైపాస్ వద్ద మంజూరైన ఫ్లైఓవర్ పనులను ప్రారంభించాలని సోమవారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ కోరారు. ఈ మేరకు మున్సిపాలిటీ పరిధిలోని పలు సమస్యలపై మంత్రికి వినతిపత్రం అందజేశారు. పెబ్బేరు బైపాస్ నుంచి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, ఫిషరీస్ కళాశాల, మోడల్ స్కూల్, ప్రాంతీయ రవాణా కార్యాలయం (ఆర్ టి ఓ ), పాలిటెక్నిక్ కళాశాల వరకు ఎన్ హెచ్ –44 వెంబడి సర్వీస్ రోడ్డు లేకపోవడంతో స్థానిక ప్రజలు, విద్యార్థులు, వాహనదారులు నిత్యం ప్రధాన జాతీయ రహదారిపై నుంచే వెళ్లాల్సి వస్తోందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనివల్ల తరచూ రహదారి ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రజల భద్రతకు ఇబ్బందిగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్థల పరిశీలన చేపట్టి, సాంకేతిక అంచనాలు సిద్ధం చేసి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కొత్తకోట బైపాస్ వద్ద ఇప్పటికే ఫ్లైఓవర్ నిర్మాణం మంజూరైనప్పటికీ పనులు ప్రారంభం కాకపోవడంతో ట్రాఫిక్ రద్దీ, ప్రమాదాల తీవ్రత పెరుగుతోందని తెలిపారు. ఈ పనులను ఆలస్యం చేయకుండా నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ( ఎన్హెచ్ 7 ) అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ కోరారు.

# శ్రావణ రెండో సోమవారం: భక్తజనసంద్రంగా మారిన శ్రీ శ్రీశ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వరాలయం

చౌటకూర్, ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర ): చౌటకూర్ మండల కేంద్రంలోని అతి పురాతన శ్రీ శ్రీ శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ మాసం రెండో సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. పవిత్ర శ్రావణ సోమవారాన్ని పురస్కరించుకుని తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల 'ఓం నమః శివాయ' నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఈ సందర్భంగా చౌటకూర్ గ్రామానికి చెందిన కాశిరెడ్డి--లావణ్య దంపతులు, కామారెడ్డి జిల్లా పిట్లం మండలానికి చెందిన ఓం ప్రకాశ్--వసుంధర దంపతులు ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఏకాదశ రుద్రాభిషేకం, లింగాభిషేకాలు జరిపించారు. ఆలయ ప్రధాన అర్చకులు అభిలాష్ తివారీ మాట్లాడుతూ.. శ్రావణ మాసం పురస్కరించుకుని ఆలయంలో ప్రతిరోజూ ప్రత్యేక పూజలు జరుగుతున్నాయని తెలిపారు. చుట్టుపక్కల గ్రామాలతో పాటు తదితర సుదూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు విశేష సంఖ్యలో తరలివస్తున్నారని పేర్కొన్నారు. దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

### ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో

## రికవరీ చేసిన ఫోన్లను బాధితులకు అప్పగింత..

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా ఆగస్ట్ 24 ( విజన్ ఆంధ్ర)

ఆర్మూర్ డివిజన్ మున్సిపల్ పట్టణ కేంద్ర పోలీస్ స్టేషన్లో సోమవారం పోగొట్టుకున్న నాలుగు సెల్ ఫోన్ లను బాధితులకు అప్పగించిన . ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ కేంద్ర ప్రభుత్వానికి చెందిన సి ఈ ఐ ఆర్ సెంట్రల్ ఈక్విమెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ సాంకేతికను ఉపయోగించి ఈ మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు రికవరీ చేసిన ఫోన్లలో మూడు సంవత్సరాల క్రితం పోయినవిగా ఒకటి ఏడాది క్రితం కాలంలో పోగొట్టుకున్న మొబైల్స్ మొత్తం నాలుగు ఫోన్లను బాధితులకు అందజేశారు.

అమూల్య .శృతి .షేక్ అస్లాం .నీరడి రాజన్న. ఇబ్రహీం.లకు ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ పోలీస్ స్టేషన్లో అందజేశారు . పోగొట్టుకున్న వారు వెంటనే అధైర్య పడకుండా సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు. తమ ఫోన్ లను తిరిగి అప్పగించినందుకు బాధితులు ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ గారికి మరియు పోలీసులకు బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.



# 25న డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు

## తహసీల్దార్ సతీష్ కుమార్



మందమర్రి, ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర) : మందమర్రి మండల కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహించనున్నట్లు తహసీల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ కార్యాలయంలో ప్రకటించిన అర్హుల జాబితా ఆధారంగా ఈ నెల 25న ఉదయం 10 గంటలకు సంద్రోన్‌పల్లి గ్రామ పరిధిలోని ఆర్‌కే ఫంక్షన్ హాల్‌లో జిల్లా అధికారుల సమక్షంలో లక్కీ డ్రా నిర్వహించనున్నామని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులను లక్కీ డ్రా పద్ధతిలో ఎంపిక చేసి,వారికి డబుల్ బెడ్రూం ఇళ్లలోని బ్లాక్, ఫ్లోర్ కేటాయించనున్నట్లు తహసీల్దార్ తెలిపారు. లబ్ధిదారులకు మాత్రమే హాల్ లోకి అనుమతి ఉంటుందని, ఇతరులకు అనుమతి లేదని స్పష్టం చేశారు. లబ్ధిదారులు తప్పనిసరిగా తమ వెంట ఆధార్ కార్డు తీసుకురావాలని సూచించారు. కేటాయింపు అనంతరం లబ్ధిదారుల్లో ఎవరైనా అనర్హులు ఉన్నట్లు వ్రాతపూర్వకంగా ఫిర్యాదులు అందితే సమగ్ర విచారణ చేపట్టి, అనర్హులకు కేటాయించిన ఇళ్లను రద్దు చేయడంతో పాటు నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో ప్రజలు అధికారులకు సహకరించి, నిజమైన అర్హులకు ఇళ్లు దక్కేలా చూడాలని కోరారు. ఏవైనా అభ్యంతరాలు, ఫిర్యాదులు ఉంటే నేరుగా ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు.

# నవనాథ సిద్ధుల గుట్టపై శ్రావణ సోమవారం వేడుకలు

## పోటెత్తిన భక్తులు. మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సందర్శన..

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా ఆగస్టు 24 ( విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీ నవ నాథ సిద్దులగుటపై శ్రావణ మాసం రెండవ సోమవారం పురస్కరించుకొని భక్తులు పోటెత్తారు ఉదయం నుంచే దాదాపు పదివేల మందికి పైగా భక్తులు తరలివచ్చి స్వామివార్లను దర్శించుకున్నారు విశేష అభిషేకాలు పూజలు శివాలయంలోని సిద్దేశ్వరునికి పంచామృతాలు బిల్వపత్రాలతో భక్తులు విశేష అభిషేకాలు చేశారు గుట్టపై ఉన్న రామాలయం దత్తాత్రేయ దుర్గామాత అయ్యప్ప ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. విచ్చేసినటువంటి భక్తులు సిద్దేశ్వరుడిని సీతారామచంద్ర స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు మరియు పల్లకి సేవలో మాజీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు సిద్దులగుట్టను దర్శించుకున్నారు ఆశన్న. రజిత రెడ్డి శివాలయంలో అభిషేకం నిర్వహించి రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు అనంతరం శ్రీ నందీశ్వర మహారాజ్ ఆధ్వర్యంలో జరిగిన సిద్దేశ్వరుని పల్లకి సేవ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు భక్తి పాటలు పాడుతూ స్వామివారి ముందర



నృత్యాలు చేస్తూ ఎంతో భక్తి భావంతో పల్లకి సేవలను నిర్వహించారు అనంతరం అన్నప్రసాద వితరణ. ఆలయానికి వచ్చిన భక్తులందరికీ అన్నప్రసాద వితరణ చేశారు. అన్నదాతలు.. వినోద్. లహరి. రామకృష్ణ. హర్షిని కుటుంబ సభ్యులు మరియు సిద్దులగుట్ట ఆలయ కమిటీ సభ్యులు సహకారంతో స్వామివారి మహా అన్న ప్రసాదం చేశారు .ఈ కార్యక్రమంలో బి సుమన్ పిసీ గంగారెడ్డి చరణ్ రెడ్డి .కొడి గల. మల్లయ్య తదితరులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు..

# రాయపర్తి పీహెచ్‌సీని సందర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

మహబూబాబాద్ బ్యూరో ఆగష్టు 24(విజన్ ఆంధ్ర ) : రాయపర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (గ్రాంజ)ను పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి వారు సందర్శించారు..

ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను పరిశీలించి, రోగులతో నేరుగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి, చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు, అవసరమైన మందులు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు.

ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెరిగే విధంగా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, పరిశుభ్రత, సౌకర్యాల విషయంలో



ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని ఎమ్మెల్యే ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డి వర్సిటీలో భద్రత గాలికి!

- టాక్సిక్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో స్పీకర్ స్టాండ్ కూలి పలువురు విద్యార్థులకు గాయాలు
- యష్‌ను చూసేందుకు స్టాండ్‌పైకి ఎక్కిన విద్యార్థులు
- విద్యాసంస్థలను సినిమా ప్రచార కేంద్రాలుగా మార్చడం సిగ్గుచేటు
- భద్రతా ప్రమాణాలు పాటించకుండా భారీ ఈవెంట్లు నిర్వహించడంపై యూఎస్‌ఎఫ్‌ఐ ఆగ్రహం
- ప్రమాదానికి కారణమైన నిర్వాహకులపై సమగ్ర విచారణ జరపాలి

దుండిగల్ ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర): మైసమ్మగూడలోని మల్లారెడ్డి విశ్వవిద్యాలయంలో నిర్వహించిన 'టాక్సిక్' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో చోటుచేసుకున్న ప్రమాదాన్ని యూఎస్‌ఎఫ్‌ఐ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. సినిమా హీరో యష్‌ను చూసేందుకు పలువురు విద్యార్థులు స్పీకర్ స్టాండ్‌పైకి ఎక్కడంతో అది ఒక్కసారిగా కూలిపోయింది. ఈ ఘటనలో పలువురు విద్యార్థులు గాయపడగా, వారిని అంబులెన్సుల ద్వారా ఆస్పత్రులకు




తరలించారు. ఈ ఘటనపై యూఎస్‌ఎఫ్‌ఐ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రకాంత్ పత్రికా ప్రకటన విడుదల చేశారు. విద్యాసంస్థల ప్రాంగణాల్లో సినిమా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు ఎలాంటి సందేశం ఇస్తున్నారని ఆయన ప్రశ్నించారు. విద్యాసంస్థలను సినిమా ప్రచార కేంద్రాలుగా మార్చడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు.

భద్రతకు ప్రాధాన్యమేది? విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన విద్యాసంస్థల్లో భద్రతా ప్రమాణాలను విస్మరించి భారీ ఈవెంట్లు నిర్వహించడం వల్లే ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని చంద్రకాంత్ ఆరోపించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, వారి వైద్య ఖర్చులను బాధ్యులే భరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఘటనకు కారణమైన నిర్వాహకులపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# విద్యార్థులకు విద్యతో పాటు నాణ్యమైన ఆహారం మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించాలి



- ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర సీనియర్ కో-ఆర్డినేటర్ దేపల్లి ప్రణయ్ కుమార్ గౌడ్,సీనియర్ కార్యదర్శి మనీశ్వర్ రెడ్డి.
- ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో గిరిజన కళాశాలలో తనిఖీ.
- కళాశాలలో విద్యా బోధన,విద్యార్థుల వసతి తదితర అంశాలపై వివరాలు సేకరణ.

నందిగామ:ఆగస్టు 24(విజన్ ఆంధ్ర న్యూస్); విద్యార్థులకు విద్యతో పాటు నాణ్యమైన ఆహారం,మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించాలని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర సీనియర్ కో-ఆర్డినేటర్ దేపల్లి ప్రణయ్ కుమార్ గౌడ్,సీనియర్ కార్యదర్శి మనీశ్వర్ రెడ్డి లు అన్నారు.అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆధ్వర్యంలో షాద్‌నగర్‌లోని గిరిజన సంక్షేమ నివాస డిగ్రీ,పీజీ కళాశాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. IHRC సీనియర్ కార్యదర్శి కార్తీక్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్ర సీనియర్ కో-ఆర్డినేటర్ దేపల్లి ప్రణయ్ కుమార్ గౌడ్,రాష్ట్ర సీనియర్ కార్యదర్శి మనీశ్వర్ రెడ్డి చింతలపల్లి నాయకత్వంలో ×ూ=జ ప్రతినిధులు ప్రేమ్ యాదవ్,అనిల్ కుమార్ కలిసి సోమవారం కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలోని విద్యార్థుల వసతి సౌకర్యాలు, మౌలిక వసతులు,తరగతి గదులు,పరిసరాల పరిశుభ్రత,మెస్‌లో అందిస్తున్న ఆహారం నాణ్యతను ప్రతినిధులు పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అలాగే అధ్యాపకులతో మాట్లాడి కళాశాలలో విద్యా బోధన,విద్యార్థుల వసతి తదితర అంశాలపై వివరాలు సేకరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారం, మెరుగైన వసతి సౌకర్యాలు, సురక్షితమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు.విద్యార్థుల హక్కులు, సంక్షేమం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని పేర్కొన్నారు. తనిఖీ సందర్భంగా గుర్తించిన అంశాలను సమగ్రంగా నివేదిక రూపంలో రూపొందించి ×ూ=జ సీనియర్ కార్యదర్శి కార్తీక్ రెడ్డి నాయకత్వంలో ఉన్నతాధికారులకు సమర్పిస్తామని తెలిపారు.విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం, వసతి, ఆహారం, మౌలిక సదుపాయాలు అందేలా నిరంతరం పర్యవేక్షిస్తామని ×ూ=జ ప్రతినిధులు తెలిపారు.

# గజ్వేల్‌లో జూనియర్ అమ్మాయిల ఫుట్ బాల్ జట్టు ఎంపికలు

-అర్హులైన క్రీడాకారునిలు హాజరు కావాలి

-జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు రాంగారి గణేష్



గజ్వేల్ ఆగస్టు 24,(విజన్ ఆంధ్ర ): సిద్దిపేట జిల్లా జూనియర్ గర్ల్స్ ఫుట్‌బాల్ జట్టు ఎంపికలు ఈ నెల 26న నిర్వహించనున్నట్లు సిద్దిపేట ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు రాంగారి గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు.వారు మాట్లాడుతూ 2011 జనవరి 1 నుండి 2013 డిసెంబర్ 31 మధ్య జన్మించిన క్రీడాకారునిలు ఎంపికలకు అర్హులని పేర్కొన్నారు.కాగా ప్రతిభ కలిగిన క్రీడాకారునిలు ఈ నెల 26న ఉదయం 9 గంటలకు గజ్వేల్ లోని గ్రీన్ ఫీల్డ్ మినీస్టేడియంలో గల ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో హాజరు కావాలని సూచించారు.ఎంపికకు వచ్చే క్రీడాకారునిలు నిర్ణీత సమయానికి హాజరుకావాలని తెలిపారు.మరిన్ని వివరాలకు 9885689008,9989484657, 8121392441 నంబర్లలో సంప్రదించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అక్బర్ ,జాయింట్ సెక్రటరీ నర్సింలు, సాజిద్ మరియు చక్రపాణి లు సభ్యులు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీసంకట విమోచన వీరాంజనేయ స్వామి వార్షికోత్సవం

-ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి

-భక్తిశ్రద్ధలతో కావడి యాత్ర.. పరమశివునికి ప్రత్యేక పూజలు



కుత్బుల్లాపూర్, ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ (వెస్ట్)లో శ్రీ సంకట విమోచన వీరాంజనేయ స్వామి దేవాలయ తృతీయ వార్షికోత్సవ మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కార్యక్రమానికి హాజరైన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో కావడి యాత్ర

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 సూరారం డివిజన్ పరిధిలోని సంజయ్ గాంధీ నగర్ నుంచి సూరారం శివాలయం వరకు నిర్వహించిన పవిత్ర కావడి యాత్రలో భరత్ సింహా రెడ్డి పాల్గొన్నారు. సంగీత పాత్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ యాత్రలో భక్తులతో కలిసి నడిచిన ఆయన సూరారం శివాలయంలో పరమశివుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులందరిపై పరమశివుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.

వెంకటేశ్వర కాలనీ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నరసింహారెడ్డి, మాధవరెడ్డి, జనరల్ సెక్రటరీ సతీష్ చక్రవర్తి, వెంకట్‌రెడ్డి, సిద్ది రాములు, శివన్‌దాస్, కాలే మహేష్, నవీన్‌రెడ్డి, శ్రవణ్‌బోస్, హరి, రోహిత్, ప్రణీత్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు. కావడి యాత్రలో యు.ఎన్.ఆర్. సురేష్‌గౌడ్, నాగరాజు, సైదులు, రాజేష్, నవీన్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# శివార్ వెంకటాపూర్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

-సర్పంచ్ ల పోరం అధ్యక్షులు తుమ్మల కనకయ్య



మర్కుక్ ఆగస్టు 24,(విజన్ ఆంధ్ర ): సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల పరిధిలోని శివార్ వెంకటాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సోమవారం నాడు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు గ్రామ సర్పంచ్ తుమ్మల కనకయ్య లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు.రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం సహా అన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడమే తమ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,సత్తమ్మ పర్వతలు, అనిల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి నవ్య డీలర్ మమత,బాలయ్య,జామిందర్,నాయకులు రాజు, దయానంద్, శ్యామ్,ఎర్రయ్య,సతీష్,మల్లేశం కర్ణాకర్, కృష్ణ, యాదగిరి, మాదరి మహిళా లబ్ధిదారులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డా. అన్న భావు సాటే 106వ జయంతి వేడుకలు



తానూర్ :ఆగష్టు 24:విజన్ ఆంధ్ర : తానూర్ మండలంలోని ఝరి బి గ్రామంలో డా. అన్న భావు సాటే గారి 106వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ సిందే ఆనందరావు పటేల్ గారు పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిందే ఆనందరావు పటేల్ గారు మాట్లాడుతూ డా. అన్న భావు సాటే గారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. అలాగే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, ఛత్రపతి శివాజీ మహారాజ్ వంటి మహనీయుల ఆలోచనలు, ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ వారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. సమాజ అభ్యున్నతి కోసం మహనీయులు చూపిన మార్గంలో నడవడమే వారికి మనం అందించే నిజమైన నివాళి అని అన్నారు. మహనీయుల ఆశయాలు చిరస్మరణీయం --- వారి బాటలో మన పయనం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ కమలాబాయి బాబన్న, ముధోల్ పీఏసీఎస్ సొసైటీ చైర్మన్ సాయిరాం, ఎంఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గైక్వాడ్ గంగాధర్, ఎమ్మార్పీఎస్ మాజీ రాష్ట్ర నాయకులు సాయి సాయిచంద్, బీఎన్ఎస్ టీవీ డైరెక్టర్ కొత్తూరు శంకర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేకల దేవదాస్, ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ, ఎమ్మెస్‌ఎఫ్ రాష్ట్ర నాయకులు మహేశ్వర్, గ్రామ కార్యదర్శి జాదవ్ విక్రమ్, అనిల్ బెంబర్, సర్పంచ్ గంగాధర్, మాజీ ఎంపీటీసీ జెల్లెవార్ శివదాస్, ఫీల్డ్ అసిస్టెంట్ జాదవ్ దన్సింగ్, బౌద్ధ సమాజ్ సభ్యులు అనిల్ వాగ్మారే, గ్రామ కమిటీ అన్న భావు సాటే అధ్యక్షుడు గైక్వాడ్ లాలూ, ఉపాధ్యక్షుడు గైక్వాడ్ బాబు, గ్రామ కమిటీ మహిళలు, యువకులు, గ్రామ ప్రజలు, గుర్ల శివదాస్ తదితరులు పాల్గొని డా. అన్న భావు సాటే గారికి ఘన నివాళులు అర్పించారు.

# ప్రజా సమస్యలపై అధికారులకు వినతులు

- జీడిమెట్ల, గాజులరామారం సర్కిళ్లలో ప్రజావాణి
- ఇంజినీరింగ్, పారిశుధ్యం, విద్యుత్ సమస్యలపై ఫిర్యాదులు

కుత్బుల్లాపూర్, ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర): ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు సోమవారం జీడిమెట్ల సర్కిల్-55, గాజులరామారం సర్కిల్-57 కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహించారు. జీడిమెట్లలో ఇంజినీరింగ్, శానిటేషన్, ఎలక్ట్రికల్ విభాగాలకు ఒక్కో దరఖాస్తు చొప్పున మొత్తం మూడు వినతులు అందాయి. గాజులరామారంలో ఇంజినీరింగ్ సమస్యలపై రెండు దరఖాస్తులు స్వీకరించారు. అందిన ఫిర్యాదులను సంబంధిత విభాగాల అధికారులకు పంపించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు.



## భూపాలపల్లి లో రెచ్చిపోతున్న దొంగలు, సినిమా పక్కిలో చైన్ స్నాచర్లు

# భయం గుప్పిట్లో స్థానికులు



భూపాలపల్లి జిల్లా ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర) మున్సిపాలిటీ పరిధిలో గల 22వ వార్డు లక్ష్మీ నగర్‌లో పట్ట పగలే చైన్ స్నాచింగ్ కలకలం. తెల్లవారుజామున సుమారు 05:44 గంటల సమయంలో లక్ష్మీ నగర్ వీధిలో స్థానిక నివాసితులు, దంపతులైన చింతకుంట్ల సాంబరెడ్డి, చింతకుంట్ల అహల్యలు రోజువారీగా మార్నింగ్ వాకింగ్ చేస్తుండగా దారుణం చోటుచేసుకుంది. వారిని పథకం ప్రకారం వెంబడించిన ఓ గుర్తుతెలియని దుండగుడు, క్షణాల వ్యవధిలోనే అహల్య మెడలోని బంగారు గొలుసును బలంగా లాక్కొని, వీధి చివర బైక్‌తో వేచి ఉన్న మరో సహచరుడితో కలిసి వేగంగా పారిపోయాడు. ఈ దృశ్యాలన్నీ స్థానిక సీసీటీవీ కెమెరాల్లో స్పష్టంగా రికార్డయ్యాయి. స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లుగా స్థానిక ఎస్సై ఈ దొంగతనానికి గల వివరాలను త్వరలోనే తేలుస్తామని తెలిపారు అన్నారు.

## పరకాల ఎక్సయిస్ స్టేషన్‌లో

# వాహనాల వేలం



హనుమకొండ జిల్లా పరకాల విజన్ ఆంధ్ర ఆగస్టు 24 : ఎక్సైజ్ స్టేషన్ పరకాల నందు వివిధ నేరాలపై పట్టుబడిన వాహనాలను జిల్లా ప్రో.ఒ ఎక్సైజ్ అధికారి వరంగల్ రూరల్ గారి ఆదేశను ప్రకారం తేదీ.25.8.2026 (మంగళవారం) రోజున ఉదయం 11:00 గంటలకు ప్రో.ఒ ఎక్సైజ్ స్టేషన్ పరకాల నందు వేలం వేయబడును. కావున ఆసక్తి కలిగినవారు ప్రో.ఒ ఎక్సైజ్ స్టేషన్ పరకాల నందు వాహనం అప్ సెట్ ప్రైస్ పై 50% డిపాజిట్‌గా చెల్లించి వేలంలో పాల్గొనవచ్చు .

## తలకొండపల్లి కేంద్రంలో

# కల్తీ నూనెతో చిరుతిళ్లు

# ప్రజారోగ్యంతో చెలగాటం !



**చిరుతిళ్ల తయారీలో నాణ్యత లేని నూనె వినియోగంపై అధికారులు తనిఖీలు చేపట్టాలి**

తలకొండపల్లి, ఆగ స్టు 24, (విజన్ ఆం ధ్ర ): తలకొండపల్లి మండల కేంద్రంలో రోడ్ల పక్కన, ప్రధాన కూడళ్ల వద్ద విక్రయిస్తున్న పకోడీలు, బజ్జీలు, ఇతర చిరుతిళ్ల తయారీలో నాణ్యత లేని నూనెను పదేపదే వినియోగిస్తున్నారన్నఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకే నూనెను పదేపదే వేడి చేసి ఆహార పదార్థాల తయారీలో ఉపయోగించడం వల్ల ప్రజల ఆరోగ్యానికి ముప్పు కలిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తలకొండపల్లి మండల కేంద్రంలోని హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, చిరుతిళ్ల బండ్లలో ఉపయోగిస్తున్న వంట నూనె నాణ్యతను సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీ చేయాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలల సమీపంలో విక్రయించే చిరుతిళ్లపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఆహార పదార్థాల తయారీలో పరిశుభ్రత పాటిస్తున్నారా? నూనెను ఎన్నిసార్లు వినియోగిస్తున్నారు? నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారా? అనే అంశాలపై అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తలకొండపల్లి మండల కేంద్రంలో ప్రత్యేక ఫుడ్ సేఫ్టీ తనిఖీలు నిర్వహించి, నాణ్యత లేని నూనెతో చిరుతిళ్ల తయారీని అరికట్టాలని సంబంధిత అధికారులను కోరుతున్నాం

## పింఛన్ల దరఖాస్తులు ఈ నెల 31లోగా సమర్పించాలి: ఎంపీడీవో కె. శంకర్



చౌటకూర్, ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర):– చౌటకూర్ మండల సెర్ప్ తెలంగాణ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం చేయూత, సామాజిక భద్రతా పింఛన్ల కింద మొదటి దశలో అర్హులైన వారికి కొత్తగా పింఛన్లు మంజూరు చేయనున్నట్లు చౌటకూర్ మండల ఎంపీడీవో కె. శంకర్ తెలిపారు. మొదటి దశలో కింది విభాగాలకు చెందిన అర్హులు పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా, తలసేమియా, సికిల్ సెల్, హీమోఫీలియా వంటి రక్త సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న బాధితులు అర్హులైన అభ్యర్థులు అవసరమైన ధ్రువపత్రాలతో తమ దరఖాస్తులను సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈ నెల 31వ తేదీలోగా సమర్పించాలని సూచించారు. ఇప్పటికే గ్రామ పంచాయతీ లేదా వార్డు కార్యాలయంలో ధ్రువపత్రాలతో దరఖాస్తు సమర్పించిన వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ వహించి అర్హులైన ప్రతి ఒక్కరినీ గుర్తించి, పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని ఎంపీడీవో కోరారు. పంచాయతీలకు అందిన దరఖాస్తులను అధికారులు పరిశీలించి, వివరాలను చేయూత పోర్టల్‌లో ఎలాంటి జాప్యం, తప్పులు లేకుండా నమోదు చేసేలా సర్పంచులు సహకరించాలని ఆయన కోరారు.

# వెలవెలబోతున్న సింగూరు.. హైదరాబాద్‌కు తాగునీటి గండం..?

**-29.9 టీఎంసీల సామర్థ్యమున్న ప్రాజెక్టులో 4.3 టీఎంసీలే మిగిలిన**

**-మరమ్మతులు, వర్షాభావంతో అడుగంటుతున్న నీటి నిల్వలు**

**-తాగు, సాగునీటిపై తీవ్ర ప్రభావం.. ప్రత్యామ్నాయాలు చూడాలని ప్రజలు, రైతుల డిమాండ్**

చౌటకూర్ ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర) :- ఉమ్మడి మెదక్ జిల్లాకు వరప్రదాయినిగా నిలిచిన సింగూరు ప్రాజెక్టు ప్రస్తుతం నీరులేక వెలవెలబోతోంది. ఒకప్పుడు జలకళతో ఉట్టిపడిన ఈ జలాశయం నేడు అడుగంటిన నీటిమట్టంతో దర్శనమిస్తోంది. సుమారు 29.9 టీఎంసీల పూర్తి స్థాయి నిల్వ సామర్థ్యం ఉన్న ఈ ప్రాజెక్టులో ప్రస్తుతం కేవలం 4.3 టీఎంసీల నీరు మాత్రమే ఉందని అధికారులు వెల్లడిస్తున్నారు. దీంతో హైదరాబాద్ మహానగరంతో పాటు సంగారెడ్డి, మెదక్, నిజామాబాద్ జిల్లాల్లోని పలు ప్రాంతాలకు తాగునీటి సరఫరాపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. నాలుగు దశాబ్దాలుగా నగరానికి ఆధారం మహారాష్ట్రలో పుట్టి కర్ణాటక మీదుగా తెలంగాణలో ప్రవహించే మంజీరా నదిపై సంగారెడ్డి జిల్లా వద్ద సింగూరు ప్రాజెక్టును నిర్మించారు. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల తాగునీటి అవసరాలు తీర్చడంలో నాలుగు దశాబ్దాలుగా ఇది కీలక పాత్ర పోషిస్తోంది. ఉమ్మడి మెదక్ జిల్లాలోని వేలాది ఎకరాలకు సాగునీటి వనరుగానూ ఉపయోగపడుతోంది. సింగూరు నుంచి మంజీరా బ్యారేజీకి నీటిని తరలించి, అక్కడి నుంచి హైదరాబాద్‌కు సరఫరా చేస్తున్నారు. ప్రస్తుతం సింగూరు నుంచి రోజుకు సుమారు 70 ఎంజీడీలు, మంజీరా బ్యారేజీ నుంచి మరో 40 ఎంజీడీల నీటిని నగరానికి తరలిస్తున్నారు. అయితే నిల్వలు పడిపోవడంతో నీటిని పంపింగ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

మరమ్మతుల నేపథ్యంలో నిల్వపై ఆంక్షలు

సింగూరు ఆనకట్ట రివెట్‌మెంట్ బలహీనంగా ఉందని డ్యామ్ సేఫ్టీ అధికారులు తేల్చడంతో ప్రభుత్వం మరమ్మతు పనులు చేపట్టింది. ఇందుకోసం కోట్లాది రూపాయలు కేటాయించినప్పటికీ పనుల్లో ఆశించిన వేగం కనిపించడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఆనకట్ట పటిష్ఠపరిచే వరకు పూర్తి స్థాయిలో నీటిని నిల్వ చేయవద్దని నిపుణులు సూచించడంతో గతంలో వచ్చిన వరద నీటిని దిగువకు విడుదల చేయాల్సి వచ్చింది. భారీ వర్షాలు కురిసిన సమయంలోనూ నీటిని నిల్వ చేసుకోలేకపోవడం ప్రస్తుత కొరతకు ప్రధాన కారణమైంది.

తగ్గిన వర్షపాతం.. కానరాని వరద

ఈ ఏడాది వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా సింగూరు ఎగువ ప్రాంతాల్లో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు. ఇతర ప్రాజెక్టులకు కొంతమేర వరద చేరుతున్నా, సింగూరుకు మాత్రం చెప్పుకోదగ్గ స్థాయిలో ఇన్‌ఫ్లో లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. సాధారణంగా సెప్టెంబర్‌లో వరద వచ్చే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు. రానున్న రోజుల్లో ఎగువన భారీ వర్షాలు కురిస్తేనే తాగునీటి సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది.

రైతులకు 'క్రాప్ హాలిడే' నష్టం

ప్రాజెక్టు మరమ్మతులు, నీటి కొరత కారణంగా గత యాసంగి నుంచే ఆయకట్టు పరిధిలో పంట విరామం (క్రాప్ హాలిడే) ప్రకటించారు. ఈ వర్షాకాలంలోనూ వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో రైతులు బోర్లపైనే ఆధారపడుతున్నారు. సింగూరు కింద ఉన్న సుమారు 40 వేల ఎకరాల ఆయకట్టు రైతులతో పాటు దిగువ ప్రాంతాల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. సాగు నిలిచిపోయినందున ప్రభుత్వం తమకు పరిహారం అందించి ఆదుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

నిలిచిపోయిన కాలువల ఆధునికీకరణ

సింగూరు పరిధిలోని మట్టి కాలువలను సీసీ కాలువలుగా మార్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సుమారు 48 కిలోమీటర్ల కాలువల నిర్మాణానికి రూ.168 కోట్లకు పైగా నిధులు మంజూరయ్యాయి. అయితే కొంత భాగం పూర్తయ్యాక పనులు నిలిచిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనులు వేగవంతం కాకపోతే రెండు పంటలనూ కోల్పోవాల్సి వస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు గేట్ల వద్ద రబ్బర్ సీల్స్ పాడై నీరు లీక్ అవుతుండటంపై విమర్శలు వస్తుండగా, నివారణ చర్యలు చేపట్టామని అధికారులు చెబుతున్నారు.

ముందస్తు ప్రణాళిక అవసరం

నీటి నిల్వలు వేగంగా తగ్గుతుండటంతో ప్రభుత్వం తక్షణమే ప్రత్యామ్నాయ వనరులను సిద్ధం చేసుకోవాలని ప్రజలు, నిపుణులు కోరుతున్నారు. హైదరాబాద్ తాగునీటి అవసరాల దృష్ట్యా పరిస్థితి మరింత జఠిలం కాకముందే ప్రణాళికాబద్ధంగా అడుగులు వేయాల్సిన అవసరముంది.



సింగూరు పరిధిలోని మట్టి కాలువలను సీసీ కాలువలుగా మార్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సుమారు 48 కిలోమీటర్ల కాలువల నిర్మాణానికి రూ.168 కోట్లకు



హైదరాబాద్ జంట నగరాలకి తాగునీటి అవసరాలకు దృశ్యం మోటార్స్ పంపింగ్



## జిల్లా స్థాయి అథ్లెటిక్స్‌లో ఎంజేపీ దౌల్తాబాద్ సత్తా

**-9 పతకాలు కైవసం.. సౌత్‌జోన్‌కు నలుగురు ఎంపిక**

దౌల్తాబాద్,ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర): సిద్దిపేట జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ఎంజేపీ దౌల్తాబాద్ విద్యార్థులు ప్రతిభ చాటారు. మొత్తం 9 పతకాలు సాధించగా 4 స్వర్ణ, 3 రజత, 2 కాంస్య పతకాలు ఉన్నాయి. ప్రతిభ కనబరిచిన ప్రవీణ్, దేవిదాస్, విష్ణు, రాఘవేంద్రలు ఈ నెల 26, 27 తేదీల్లో హన్మకొండలో జరిగే సౌత్‌జోన్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ స్వప్న విద్యార్థులను, ఫిజికల్ డైరెక్టర్ సాయికృష్ణ, పీఈటీలు బస్వరాజ్, దాంబులను అభినందించారు.

## మండల కేంద్రంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**-స్థానిక సర్పంచ్ బుల్లె రాణి మల్లేశం**



మర్కుక్ ఆగస్టు 24,(విజన్ ఆంధ్ర ): సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలో గల గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సోమవారం నాడు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాణి మల్లేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,మహిళా లబ్ధిదారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రయాన్-3 విజయానికి రెండేళ్లు..



**భారత అంతరిక్ష ప్రస్థానానికి స్ఫూర్తిదాయక ఘట్టం**

**ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవం**

**యువత శాస్త్ర, సాంకేతిక రంగాల వైపు అడుగులు వేయాలి: లయన్ అన్నెం కోటిరెడ్డి**

బాచుపల్లి, ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర): భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) సాధించిన చారిత్రాత్మక విజయాన్ని స్మరించుకునే రోజు ఆగస్టు 23. 2023లో ఇదే రోజున చంద్రయాన్-3 మిషన్‌లోని విక్రమ్ ల్యాండర్ చంద్రుడి దక్షిణ ధ్రువ ప్రాంతంలో విజయవంతంగా సాఫ్ట్ ల్యాండింగ్ కావడంతో భారత్ అంతరిక్ష రంగంలో సరికొత్త చరిత్ర సృష్టించింది. చంద్రుడి దక్షిణ ధ్రువ ప్రాంతంలో విజయవంతంగా ల్యాండర్‌ను దింపిన తొలి దేశంగా భారత్ ప్రపంచ రికార్డు నెలకొల్పింది. ఈ చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 23ను జాతీయ అంతరిక్ష దినోత్సవం'గా ప్రకటించింది. దేశ శాస్త్రవేత్తల ప్రతిభ, అంకితభావం, అకుంఠిత కృషిని గుర్తుచేసుకోవడంతో పాటు భావితరాల్లో శాస్త్ర, సాంకేతిక రంగాలపై ఆసక్తిని పెంపొందించడమే ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశమని లయన్ అన్నెం కోటిరెడ్డి పేర్కొన్నారు. భారత అంతరిక్ష ప్రస్థానంలో ఇస్రో శాస్త్రవేత్తల కృషి ఎంతో ప్రశంసనీయమన్నారు. పరిమిత వనరులతో ప్రపంచ స్థాయిలో అద్భుత విజయాలను సాధిస్తున్న భారత శాస్త్రవేత్తలు దేశ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు.

**యువతలో శాస్త్రీయ ఆలోచన పెంపొందించాలి**

జాతీయ అంతరిక్ష దినోత్సవం కేవలం ఒక విజయాన్ని గుర్తుచేసుకునే సందర్భం మాత్రమే కాదని, భవిష్యత్ తరాలను శాస్త్ర, సాంకేతిక రంగాల వైపు ప్రోత్సహించే స్ఫూర్తిదాయక దినమని అన్నారు. విద్యార్థులు, యువత శాస్త్రవేత్తల విజయాల నుంచి స్ఫూర్తి పొంది పరిశోధన, ఆవిష్కరణలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. భారత అంతరిక్ష రంగం మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ "జై హింద్.. జై ఇస్రో" అని లయన్ అన్నెం కోటిరెడ్డి పేర్కొన్నారు.

# బీసీ కులగణన జరిగే వరకు పోరాటం ఆగదు

**- బీసీల కులగణన జరిగితేనే బీసీలకు న్యాయం జరుగుతుంది"..**

**- చేగూర్ పిఏసీఎస్ చైర్మన్ పసుల బుచ్చయ్య.**

**- హైదరాబాద్‌లో హనుమంతరావు ఆధ్వర్యంలో ధర్నాకు,నందిగామ మండలం నుండి తరలిన కాంగ్రెస్ బీసీ నేతలు**



నందిగామ:ఆగస్టు 24(విజన్ ఆంధ్ర న్యూస్);- బీసీ కులగణన జరిగే వరకు పోరాటం ఆగదని, బీసీల కులగణన జరిగితేనే బీసీలకు న్యాయం జరుగుతుందని చేగూర్ పిఏసీఎస్ చైర్మన్ పసుల బుచ్చయ్య అన్నారు.సోమవారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో "బీసీల కులగణన జరిగితేనే బీసీలకు న్యాయం జరుగుతుంది"అనే నినాదంతో నిర్వహించిన ధర్నాకు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలం నుంచి కాంగ్రెస్ బీసీ నేతలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా పిఏసీఎస్ చైర్మన్ పసుల బుచ్చయ్య మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ, బీసీలకు జనాభా ప్రాతిపదికన న్యాయం జరగాలంటే కులగణన తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు.రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో బీసీల హక్కుల కోసం పోరాడుతున్నారని,జనగణనతో పాటు బీసీల కులగణన కూడా నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారని అన్నారు.జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.కులగణనలో బీసీల వివరాలు ఎందుకు ఉండకూడదని ప్రశ్నించారు.బీసీల కులగణన జరిగితేనే వారి జనాభా,సామాజిక, ఆర్థిక పరిస్థితులు స్పష్టంగా తెలుస్తాయని,దాని ఆధారంగా బీసీల అభివృద్ధికి సరైన ప్రణాళికలు రూపొందించవచ్చన్నారు.ఈ ధర్నాకు షాద్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ అందె మోహన్,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,వెంకమ్మంగూడ గ్రామ సర్పంచ్ గొర్లపల్లి అశోక్,చేగూర్ సర్పంచ్ మంకాల శ్రీశైలం,కావలి కృష్ణ తదితరులు హాజరయ్యారు.

# 2018 పీఆర్సీ తర్వాత నియామకమైన విద్యుత్ ఉద్యోగులకు న్యాయం చేయాలి

**- 2026 పీఆర్సీలో అన్యాయం జరగకుండా ఐక్యంగా పోరాడతాం**

**- మింట్ కాంపౌండ్ బీసీ భవన్‌లో తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్-82 ఆధ్వర్యంలో సుదీర్ఘ చర్చ**

కుత్బుల్లాపూర్, ఆగస్టు 24: (విజన్ ఆంధ్ర); తెలంగాణ విద్యుత్ రంగంలో 2018 పీఆర్సీ అనంతరం డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా జూనియర్ లైన్‌మెన్, జూనియర్ అసిస్టెంట్, సబ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్ తదితర హోదాల్లో నియమితులైన ఉద్యోగుల సమస్యలపై తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్-82 ఆధ్వర్యంలో ఆదివారం మింట్ కాంపౌండ్‌లోని బీసీ భవన్‌లో సుదీర్ఘంగా చర్చ జరిగింది. గత పీఆర్సీలో తమకు జరిగిన అన్యాయాన్ని సమీక్షిస్తూ.. రానున్న 2026 పీఆర్సీలో అలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో కూలంకషంగా చర్చించారు.

**గత పీఆర్సీలో జరిగిన అన్యాయంపై ఆవేదన**

2018 పీఆర్సీ అనంతరం విద్యుత్ శాఖలో ప్రత్యక్ష నియామకాల ద్వారా ఉద్యోగాల్లో చేరిన సిబ్బందికి 2022లో అమలైన పీఆర్సీలో తగిన ప్రయోజనాలు అందలేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు జరిగిన నష్టాన్ని గుర్తించి, భవిష్యత్‌లో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సమావేశంలో అభిప్రాయపడ్డారు.

**2026 పీఆర్సీపై ముందస్తు కార్యాచరణ**

రానున్న 2026 పీఆర్సీలో ఉద్యోగులకు ఎలాంటి అన్యాయం జరగకుండా ముందస్తుగానే కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించారు. సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతోపాటు, అవసరమైతే సంఘటితంగా ఉద్యమించేందుకు సిద్ధంగా ఉండాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు.




**ఉద్యోగులంతా ఒకే తాటిపైకి రావాలి**

హోదాలు, విభాగాలతో సంబంధం లేకుండా విద్యుత్ రంగంలోని ఉద్యోగులంతా ఐక్యంగా ఉండాలని సమావేశంలో నాయకులు సూచించారు. న్యాయమైన డిమాండ్ల సాధనకు ఉద్యోగుల ఐక్యతే ప్రధాన బలమని పేర్కొన్నారు.

**హక్కుల సాధనకు సంఘటిత పోరాటం**

2026 పీఆర్సీ ప్రక్రియలో తమ సమస్యలు, డిమాండ్లను బలంగా వినిపించేందుకు ఉద్యోగులు సిద్ధంగా ఉండాలని నిర్ణయించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈసారి ముందుగానే కార్యాచరణ చేపట్టాలని సమావేశంలో తీర్మానించారు.

**నాయకుల సమక్షంలో సుదీర్ఘ చర్చ**

సమావేశంలో తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్-82 రాష్ట్ర అధ్యక్షుడు శౌకత్ పాషా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిలు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జలీల్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ దప్పు వెంకటేశం, రాష్ట్ర నాయకుడు వెంకట్ రెడ్డి, కంపెనీ నాయకులు ప్రభాకర్ చారి, బాల్ రెడ్డి, కావలి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఉద్యోగుల సమస్యలు, పీఆర్సీ అంశాలు, భవిష్యత్ కార్యాచరణపై నాయకులు ఉద్యోగులతో సుదీర్ఘంగా చర్చించారు.

**2026 పీఆర్సీలో న్యాయం సాధించడమే లక్ష్యం**


గత పీఆర్సీలో ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా 2026 పీఆర్సీలో న్యాయం జరిగేలా ఐక్యంగా కృషి చేయాలని సమావేశం నిర్ణయించింది. ఇందుకోసం ఉద్యోగులందరూ సంఘటితంగా ఉండి, అవసరమైన సమయంలో ఉద్యమ కార్యాచరణలో భాగస్వాములు కావాలని నాయకులు పిలుపునిచ్చారు.



## నాగార్జున పాఠశాల ప్రధానోపాధ్యాయులు రూపకి ఘనంగా ట్రస్మా ఆధ్వర్యంలో ఘన నివాళి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగష్టు 24 : నల్గొండ జిల్లాలోని కొండమల్లేపల్లె నాగార్జున పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రూపని వారి విద్యార్థుల చేతిలో హత్యకు గురైన సందర్భంగా సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర ట్రస్మా గౌరవ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు రూపను హత్య చేయడం చాలా బాధాకరమని నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు కూల్ భూషణ్ శర్మ, జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జె ఎస్ పరంజోతి,యాదగిరి శేఖర్ రావు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, మండల అధ్యక్షులు శ్రీనివాస రెడ్డి,అభిలాష్, తదితరులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు,వారి కుటుంబానికి మరియు పాఠశాల విద్యార్థులకు మనోధైర్యాన్ని అందించామని తెలియజేశారు.

## ఆర్మూర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు...



ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా ఆగస్టు 24 ( విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ డివిజన్ మున్సిపల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మన కాలనీ మన బాధ్యత మన భద్రత అనే కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పిప్పిరి రోడ్ లో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఆర్మూర్ ఎస్హెచ్ఓ సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది ఈ సదస్సులో విద్యార్థులకు ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాల నిర్మూలన డ్రగ్స్ వల్ల జరిగే నష్టాలు యువత వాటికి దూరంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు ట్రాఫిక్ నియమాలు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించడం సైబర్ నేరాలు ఆన్లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండడం సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకునే జాగ్రత్తలు. షీ టీమ్స్ .మహిళలు విద్యార్థినులు రక్షణ కోసం పోలీసులు అందిస్తున్న సేవలు అత్యవసర సమయాల్లో సంప్రదించాల్సిన విధివిధానాలను వివరించారు ఈ కార్యక్రమంలో ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ మరియు కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

## వడ్యాల్ లో డబుల్ లైన్ బైపాస్ రోడ్, డ్రైనేజి పనులకు కొలతలు ప్రారంభం

నిర్మల్, ఆగస్ట్ 24. ( విజన్ ఆంధ్ర ):రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి ఆదేశాల మేరకు వడ్యాల్ ఊరు మధ్యలో డబల్ లైన్ రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు పెద్ద చెరువు అలుగువాటర్ బిర్జి బైపాస్ రోడ్డు నిర్మాణం మరియు కెనాల్ పై రోడ్డు బ్రిడ్జి నిర్మాణం కొరకు ఆర్ అండ్ బీ రాజు అంజనేశ్వర్ గారు కొలతలు చేసి పంపడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండ్ర నరేష్ రెడ్డి సర్పంచ్ పసుపుల నరేష్ మాజీ జెడ్పిటిసి నారా గౌడ్ ఉప సర్పంచ్ రవీందర్ ఆత్మ డైరెక్టర్ కిరణ్ సింగ్ ఠాకూర్ పోతా రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు

# హుస్నాబాద్‌లో 250 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

**- పనులను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్**

హుస్నాబాద్ విజన్ఆంధ్ర ఆగష్టు 24 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో నిర్మితమవుతున్న 250 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న మంత్రి, పనుల నాణ్యత, వేగం, నిర్మాణ ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్మాణ పనులను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో నిర్మిస్తున్న 250 పడకల ఆసుపత్రి భవనం పూర్తయితే ప్రజలకు ఆధునిక వైద్య సదుపాయాలు మరింత చేరువ కానున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.నిర్మాణ పనుల సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేసిన మంత్రి, ఆసుపత్రి భవన నిర్మాణం నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.మంత్రి వెంట మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి,కౌన్సిలర్ కేశవేణి రమేష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వడ్డేపల్లి వెంకట రమణ, యూత్ కాంగ్రెస్ నాయకుడు చెన్నవేణి విద్యాసాగర్ అధికారులు తదితరులు ఉన్నారు.



# మెడికల్ కాలేజీ విద్యార్థుల హాస్టల్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి జిల్లా ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర) : గణపురం మండలంలోని చెల్పూర్ శివారులో ఉన్న మెడికల్ కాలేజీ విద్యార్థుల కొరకు నూతనంగా నిర్మిస్తున్న హాస్టల్ భవన నిర్మాణపనులను భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిర్మాణంలో ఉన్న ప్రతి గదిని సందర్శిస్తూ పనుల పురోగతిని స్వయంగా పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ హాస్టల్ నిర్మాణ పనులను వేగవంతం చేసి సెప్టెంబర్ మొదటి వారంలోగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత శాఖ అధికారులు మరియు కాంట్రాక్టర్లకు సూచించారు.సుమారు 242 మంది విద్యార్థుల వసతి సౌకర్యార్థం నిర్మిస్తున్న ఈ హాస్టల్ భవనాన్ని నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు.భవన నిర్మాణం పూర్తైన అనంతరం హాస్టల్ చుట్టూ ప్రహరీ గోడతో పాటు ఫెన్సింగ్ ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అవసరమైతే అదనపు నిధులు కూడా కేటాయించి విద్యార్థులకు మెరుగైన వసతి వాతావరణం కల్పించేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్,వైస్ చైర్మన్ శ్రీ అంబాల శ్రీనివాస్,మెడికల్ కాలేజీ ప్రొఫెసర్లు తదితరులు పాల్గొన్నారు.



# పద్మానగర్ ఫేజ్-1లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**- నీటి సరఫరా సమస్యను తక్షణమే పరిష్కరించాలి**

**- జలమండలి జీఎంకు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ వినతి**

**- శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులకు విజ్ఞప్తి**

కుత్బుల్లాపూర్, ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర): జీడిమెట్ల సర్కిల్ పరిధిలోని పద్మానగర్ ఫేజ్--1 కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. కాలనీలో నీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన సోమవారం స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో మాట్లాడి నీటి సరఫరా పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానికులతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో జలమండలి జనరల్ మేనేజర్ మాధవిని కలిసి సమస్యను వివరించారు. పద్మానగర్ ఫేజ్--1లో క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి, కాలనీవాసులకు నిరంతరాయంగా తాగునీరు అందేలా తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. తాత్కాలిక చర్యలతో సమస్యను వాయిదా వేయకుండా శాశ్వత పరిష్కారం కోసం అవసరమైన చర్యలు చేపట్టాలని కూన శ్రీశైలం గౌడ్ అధికారులను కోరారు. సమస్య పరిష్కారానికి జలమండలి అధికారులు సానుకూలంగా స్పందించి, క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. తమ నీటి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు, డివిజన్ కాంగ్రెస్ నాయకుడు గడ్డం రాజేందర్ రెడ్డి, దుర్గారావు, కాలనీవాసులు ముత్యాలు, శివ నాగిరెడ్డి, మోహన్ సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి, వేణు, సత్యం, సురేందర్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## టీపీసిసి ఎస్సి డిపార్ట్మెంట్ చైర్మన్ సత్యనారాయణను కలిసిన నూతన కాంగ్రెస్ పార్టీ ఎస్సి డిపార్ట్మెంట్ మండల చైర్మన్‌లు

మర్కుక్ ఆగస్టు 24,(విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ సంక్షేమ పతకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని టీపీసిసి ఎస్సి డిపార్ట్మెంట్ స్టేట్ చైర్మన్ సత్యనారాయణ తెలిపారు.ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఎస్సి డిపార్ట్మెంట్ గజ్వేల్ నియోజకవర్గంలోని కొండపాక, వర్గల్, మర్కుక్, ములుగు మండలాల చైర్మన్ లుగా నియమించబడ్డ కర్ణాకర్, మట్ట సాయి,ప్రభుదాస్,తూర్పింటి రాజులు జిల్లా చైర్మన్ తప్పెట శంకర్, స్టేట్ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం నూతన మండలాల చైర్మన్‌లను అభినందించారు.సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని నూతన మండలాల చైర్మన్ లకు వారు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల చైర్మన్ లతో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకారం శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే యూరియా ఇప్పించాలి...

బోధన్, ఆగష్టు24 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని దుద్యాల్, దౌత్యల్, పాండు, బెల్లాల్ తర్ఫాల సన్నకారు రైతులకు యూరియా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ సోమవారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీఓ విజయకుమారి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కొందరు రైతుల దగ్గర స్మార్ట్ఫోన్లు లేక యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకోలేకపోతున్నామని, స్మార్ట్ ఫోన్లు ఉన్నవారికి యూరియా బుక్ కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు సంబంధిత అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని, వెంటనే సమస్య పరిష్కరించాలని కోరారు. ఇట్టి యాప్ లో వస్తున్న టెక్నికల్ సమస్యను సంబంధిత పై అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. ఇప్పటికి మాత్రం సొసైటీ ద్వారా మ్యాన్యువల్ పద్ధతిలో పట్టాదారు పాసు పాసు బుక్కుల ఆధారంగా తక్షణమే యూరియా బస్తాలను ఇప్పించి ఆదుకోవాలని వినతిలో కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని రైతులు హెచ్చరించారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ప్రజావాణి

**- నందిగామ ఇంచార్జ్ ఎంపిడివో అరుంధతి.**

**- నందిగామలో ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరించిన ఇంచార్జ్ ఎంపిడివో**

నందిగామ:ఆగస్టు 24(విజన్ ఆంధ్ర న్యూస్): ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని,ప్రజలు తమ సమస్యలను ప్రజావాణికి దరఖాస్తు చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని నందిగామ మండల ఇంచార్జ్ ఎంపిడివో అరుంధతి అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల కేంద్రంలో సోమవారం తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి నందిగామ ఇంచార్జ్ ఎంపిడివో ఫిర్యాదులు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ ఈ రెండవ ప్రజావాణి కార్యక్రమంలో రెండు ఫిర్యాదులు వచ్చాయని,ఒకటి రెవెన్యూశాఖ, రెండవది పంచాయతీ శాఖకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.వచ్చిన ఫిర్యాదులు పరిశీలన చేస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.ఫిర్యాదుదారులకు ప్రభుత్వ సేవలు మరింత అందుబాటులోకి తేవడమే ప్రజావాణి లక్ష్యం అని,ప్రతి సోమవారం మండల కేంద్రంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు అందరూ ఉపయోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ సైదులు, ఎంపీవో చక్రధర్ గౌడ్,మండల స్థాయి అధికారులకు తదితరులు పాల్గొన్నారు.

# మర్కుక్ మండలంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



మర్కుక్ ఆగస్టు 24,(విజన్ ఆంధ్ర ) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందజేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం మర్కుక్ మండల కేంద్రంలోని మర్కూక్,శివార్ వెంకటాపూర్,ఎర్రవల్లి,అంగడి కిష్టాపూర్,గ్రామలలో గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సోమవారం నాడు ఆయా గ్రామాల సర్పంచ్ లు రేషన్ కార్డుల కార్యక్రమాన్ని నిర్వహించారు.మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు గ్రామ సర్పంచ్ తుమ్మల కనకయ్య,మండల సర్పంచ్ ల పోరం ప్రధాన కార్యదర్శి కవిత రాంమోహన్ రెడ్డి,సర్పంచ్ లు రాణి మల్లేశం,కొండల్ రెడ్డి అర్హులైన లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ లు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేందుకు కృషిచేస్తున్నామన్నారు.ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ కార్డుల ద్వారా రేషన్ సేవలు మరింత సులభతరం కానున్నాయని తెలిపారు.రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం సహా అన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడమే తమ లక్ష్యమన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు ఉప సర్పంచ్ సుదర్శన్,ఆయా గ్రామాల వార్డు సభ్యులు,సత్తమ్మ పర్వతలు,అనిల్ గ్రామ పంచాయతీ కార్యదర్శులు నవ్య,వాణి,రేషన్ డీలర్లు,నాయకులు బిక్షపతి స్వామి శ్రీశైలం జామిందర్,రాజు,దయానంద్,శ్యామ్,ఎర్రయ్య,సతీష్,మల్లేశం కర్ణాకర్,కృష్ణ,యాదగిరి మాదరి మహిళా లబ్ధిదారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం ప్రజావాణికి 75 దరఖాస్తులు

**- ప్రజావాణికి 75 దరఖాస్తులు**

**- సత్వర పరిష్కారానికి అధికారులకు అదనపు కలెక్టర్ ఆదేశం**

**- వినతులను క్షుణ్ణంగా పరిశీలించి జాప్యం లేకుండా పరిష్కరించాలి**



దుండిగల్, ఆగస్టు 24: (విజన్ ఆంధ్ర) ప్రజల నుంచి అందే సమస్యలను సత్వరమే పరిష్కరించడమే జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యమని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన ఆదేశించారు. సోమవారం మేడ్చల్-- మల్కాజిగిరి జిల్లా సమీకృత కలెక్టరేట్ సముదాయం (×ణూజ) సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమానికి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రతి అర్జీని సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, నిబంధనల మేరకు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలకు సంబంధించి ప్రజల నుంచి మొత్తం 75 దరఖాస్తులు అందినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. అందిన వినతులను సంబంధిత శాఖలకు పంపించి, వాటిపై సత్వర చర్యలు తీసుకునేలా జిల్లా యంత్రాంగం పర్యవేక్షిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి (ణ=ూ) మాలతి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం...

## ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి..



?బోధన్, ఆగష్టు24 (విజన్ ఆంధ్ర) : రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ?బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, గ్రంథాలయం సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నగేష్ రెడ్డి లతో కలిసి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల తరగతి గదులను, పుస్తకాల వసతులను పరిశీలించి, విద్యార్థులకు అందుతున్న సదుపాయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 28లక్షల మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల బలోపేతానికి నిధులు కేటాయిస్తోందని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తాగునీరు, మౌలిక సదుపాయాలు, మరుగుదొడ్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఉన్నత శిఖరాలకు చేరే విధంగా కృషి చేయాలని అధ్యాపకులకు సూచించారు. కళాశాలలలో మౌలిక వసతులు పెంచేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమయాన్ని వృథా చేయకుండా విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ విజయకుమారి, మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి, తహసీల్దార్ విఠల్, మున్సిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శరత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు దాము, నాగేశ్వర్ రావు, మాజీ అధ్యక్షులు పాషా, నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుపై శ్రద్ధ

**- మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్‌రెడ్డి**

**- సీఎం అల్పాహారం పథకం ప్రారంభం**

చేవెళ్ల, ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర) : విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుపై పూర్తి స్థాయిలో దృష్టి సారించగలరు అని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులోని ప్రభుత్వ పాఠశాలలో సోమవారం సీఎం అల్పాహారం పథకాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం ద్వారా ఆరోగ్యంతోపాటు విద్యాభ్యాసం మెరుగుపడుతుందని తెలిపారు. చిన్నారులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుపై ఏకాగ్రత చూపగలరని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యతోపాటు నాణ్యమైన అల్పాహారం అందించడం అభినందనీయమన్నారు. పౌష్టికాహారం విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాముగౌడ్, కౌన్సిలర్లు శైలజాఆగిరెడ్డి, శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాదవ్ రమేష్ ఆధ్వర్యంలో

# కాంగ్రెస్ పార్టీ సర్వ సభ్య సమావేశం

ంలింగాపూర్ ఆగస్టు 24(విజన్ ఆంధ్ర )లింగాపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో సర్వ సభ సమావేశం నిర్వహించారు.లింగాపూర్ మండలం నుండి ప్రతిగ్రామ పంచాయతీ కెళ్ళి ప్రతి ఒక్కరిని ఏనుకోవడం జరిగింది ఎక్కూటి సభ్యులు,మెస్రం,బాధి పటేల్,ఆత్రం అనిల్ కుమార్,చవాన్ సునీల్,చిరంజీవి,తదితరులకు ఇతర ఇతర పదవీలు సహకరించారు, ఈ కార్యక్రమం లో,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అడ్వర్టైజ్మెంట్ బోర్డ్‌ల టెండర్ నిర్వహించాలి

**- అడ్వటైజ్మెంట్ అవినీతిపై విచారణ జరపాలని బిఆర్ఎస్, బీఎస్పీ పార్టీల ధర్నా**

**- ఆర్డీవోకు వినతిపత్రం**



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగష్టు 24 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలో డివైడర్ల మధ్య దాదాపు వందవరకు అడ్వటైజ్మెంట్ బోర్డులను ఏర్పాటు చేశారని,ఒక్కొక్క బోర్డుకు గుర్తు తెలియని వ్యక్తులు నెలకు వంద2500 రూపాయల చొప్పున ప్రకటన వంద బోర్డులకు రెండు లక్షల యాభై వేల రూపాయలు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. అదేవిధంగా విద్యుత్ స్తంభాలకు ఏర్పరచిన ప్రకటన బోర్డులకు ఒక్క బోర్డ్ కు నాలుగువేల రూపాయలు వసూలు చేసినారన్నారు. ఈ బోర్డులకు 4 లక్షల వరకు ఆదాయం మున్సిపాలిటీ ఆదాయం కోల్పోయిందన్నారు. ఇంత ఆదాయం వచ్చే టెండర్లను ఎటువంటి పత్రిక ప్రకటనలు ఇవ్వకుండా గుట్టు చప్పుడుగా మంత్రి అండదండలతోనే సదరు గుర్తు తెలియని వ్యక్తికి కేటాయించారని,మున్సిపల్ పాలకవర్గం ,మున్సిపల్ కమిషనర్ టెండర్ నిర్వహించకుండానే ఈ దోపిడీ ఏమిటని బిఆర్ఎస్ నాయకులు అయిలేని మల్లికార్జున్ రెడ్డి, బిఎస్పి పార్టీ నాయకులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ప్రశ్నించారు. మున్సిపల్ పాలకవర్గం టెండర్ నిర్వహించకుంటే రాజీనామా చేయాలని, కమిషనర్ కు బదిలీపై వేరే చోటుకు వెళ్లాలరన్నారు.మున్సిపల్ ఆదాయానికి గండి కొడితే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు.బి ఆర్ఎస్ ,బీఎస్పీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ అవినీతి టెండర్లపై ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఈ టెండర్లపై విచారణ జరపాలని ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు వేల్పుల రాజు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు మార్క శ్రీనివాస్,యాస శ్రీనివాస్, వికాస్ యాదవ్,రాజు, కొమరయ్య, మొగిలి పాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచిత బ్యాగులు షూ పంపిణీ

మల్దకల్ ఆగష్టు 24 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్దకల్ విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందించబడిన బ్యాగులు మరియు షూ పంపిణీ కార్యక్రమం ప్రిన్సిపాల్ శ్రీలతా రెడ్డి గారి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు శారీరకంగా , మానసికంగా దృఢంగా ఉ ండడానికి ఆటలు కచ్చితంగా చేస్తూ వాటిని ఆడడానికి షూ పంపిణీ చేయడం జరిగిందని మరియు నిరంతరం కళాశాలకు వచ్చే విద్యార్థుల ఆర్థిక పరిస్థితులు అర్థం చేసుకొని వారు పుస్తకాలు రోజు కళాశాలకు తీసుకురావడానికి మంచి బ్యాగులు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. కావున విద్యార్థులు వీటన్నిటిని ఉపయోగించుకుని శారీరకంగా , మానసికంగా దృఢంగా ఉంటూ మంచి విద్యను పెంపొందించుకోవాలని దాని ద్వారా కళాశాల ఉత్తీర్ణత శాతాన్ని పెంచుతూ కళాశాలకు మరియు వారి తల్లిదండ్రులకు అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శికి మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు




తెలియజేశారూ. బ్యాగులు మరియు షూ అందుకున్న విద్యార్థులు చాలాఆనందశీతో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నరసింహులు, రామాంజనేయులు గౌడ్, భాగ్యలక్ష్మి, గోవర్ధన్ రెడ్డి, శ్రీకాంత్, సుధాకర్, మాధురి, రంగస్వామి ,కమలహాసన్ ఇష్తికర్ మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# 48 ఏళ్ల తర్వాత ఆత్మీయ కలయిక..

**- దుండిగల్ పాఠశాల పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం**

**- చిన్ననాటి స్నేహితుల ఆత్మీయ కలయికతో నాటి జ్ఞాపకాలు నెమరువేసుకున్న పూర్వ విద్యార్థులు**

**- ఐదుగురు మిత్రులకు ఘన నివాళి.. ఆరు నెలలకు ఒకసారి కలుసుకోవాలని నిర్ణయం**

**- వచ్చే సమావేశం దుండిగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించాలని తీర్మానం**

సూరారం, ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర): దాదాపు 48--49 ఏళ్ల తర్వాత 1977--78 బ్యాచ్‌కు చెందిన దుండిగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు సూరారంలోని నార్త్ సిటీ హైస్కూల్‌లో ఆత్మీయంగా కలుసుకున్నారు. సామాజిక, పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తొలిసారిగా ఈ సమ్మేళనం నిర్వహించారు. అప్పట్లో తమ తరగతిలో 22 మంది విద్యార్థులు ఉ



ండగా, కిషన్‌రావు, చక్రధర్, మైమూత్, కృష్ణ, బలరాం అనే ఐదుగురు స్నేహితులు మృతి చెందారని గుర్తుచేసుకుంటూ వారికి ఘన నివాళు లర్పించారు. సమావేశానికి 11 మంది పూర్వ విద్యార్థులు హాజరై చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనివార్య కారణాలతో మరో ఐదుగురు హాజరు కాలేకపోయారు. అప్పట్లో పదో తరగతి ఉత్తీర్ణులైన శ్రీనివాస్ ఎన్ఎఫ్‌సీలో ప్రభుత్వ ఉద్యోగం చేయగా, డాక్టర్ మోహన్ ప్రభుత్వ వైద్యుడిగా సేవలందించారు. కొండల్‌రెడ్డి ఆర్అండ్‌బీ శాఖలో ఉద్యోగం చేసి పదవీ విరమణ పొందారు. తాము చదువులో వెనుకబడినా వ్యాపారాలు, ఉద్యోగాలు, వ్యవసాయం ద్వారా స్థిరపడి, తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించి మంచి ఉద్యోగాల్లో స్థిరపడేలా చేయడం ఎంతో ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా కోలా రవీందర్ కుమారుడు కోలా శ్రీకాంత్ (సివిల్ ఇంజనీర్), కోలా వెంకటేష్ కుమారుడు కోలా అరవింద్ (వైద్యుడు, అసిస్టెంట్ ప్రొఫెసర్) తదితరులు పూర్వ విద్యార్థులను శాలువాలతో సత్కరించారు. డాక్టర్ మోహన్ మాట్లాడుతూ మనుమలు, మనుమరాళ్లను సైతం ఉన్నత విద్య వైపు ప్రోత్సహించాలని కోరారు. కొండల్‌రెడ్డి వ్యవసాయంపై దృష్టి పెట్టాలని, సత్తిరెడ్డి పారిశ్రామిక రంగంలోకి వచ్చి వ్యాపారాలు చేయాలని సూచించారు. రాజేశ్వరరావు ఉద్యోగాల కంటే వ్యాపారం మిన్న అన్నారు. కోలా రవీందర్ మాట్లాడుతూ తమ పిల్లలు విదేశాల్లో సైతం స్థిరపడటం తల్లిదండ్రుల కృషి, తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువుల ఆశీస్సుల ఫలితమన్నారు. ఆరు నెలలకు ఒకసారి పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించాలని, హాజరుకాని స్నేహితులను కూడా తదుపరి సమావేశాలకు తీసుకురావాలని నిర్ణయించారు. వచ్చే సమావేశాన్ని తాము చదువుకున్న దుండిగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించాలని తీర్మానించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కమ్యూనికేషన్ శిక్షణ



చేవెళ్ల, ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర): విద్యార్థుల భవిష్యత్ ఉద్యోగ అవకాశాలకు కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. కాంచనలత అన్నారు. సోమవారం చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కెరీర్ డెవలప్‌మెంట్ సెల్, ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి కమ్యూనికేషన్ నైపుణ్యాల శిక్షణ నిర్వహించారు. శ్రీ సత్యసాయి సేవా సంస్థ సహకారంతో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు కమ్యూనికేషన్, వ్యక్తిత్వ వికాసం, ఇంటర్వ్యూ నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసంపై అవగాహన కల్పించారు. ఆచరణాత్మక ఉదాహరణలు, చర్చల ద్వారా ఇంటర్వ్యూలను ధైర్యంగా ఎదుర్కోవడం, తమ అభిప్రాయాలను స్పష్టంగా వ్యక్తం చేయడంపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. ఎం. రమేష్ బాబు, గోపాలచారి, నేషనల్ యూత్ లీడర్‌షిప్ కన్వీనర్ శ్రవణ్, శిక్షకులు ఆర్. గౌరీ నందన, కె. శ్రీనిజ, సంస్థ సభ్యులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## సిద్దిపేట బిజెపి కో ఆపరేటివ్ సెల్ జిల్లా కన్వీనర్‌గా జనగామ వేణుగోపాలరావు



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగష్టు 24 : సిద్దిపేట జిల్లా బీజేపీ కో ఆపరేటివ్ సెల్ జిల్లా కన్వీనర్‌గా జనగామ వేణుగోపాలరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా వేణుగోపాలరావు మాట్లాడుతూ నాపై నమ్మకముంచి నా నియామకానికి సహకరించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి, మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావుకి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మూగ జయశ్రీకి, సిద్దిపేట జిల్లా బీజేపీ అధ్యక్షుడు భైరీ శంకర్ కి, కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావుకి, కేంద్ర మాజీ సెన్సార్ బోర్డ్ సభ్యులు లక్కిరెడ్డి తిరుమలకి, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తోట స్వరూపకి, జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి ఖమ్మం వెంకటేశంకి, బీజేపీ అక్కన్నపేట మండల అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డికి, జిల్లా బీజేపీ గిరిజన మోర్చా అధ్యక్షుడు నూనావత్ మోహన్ నాయక్ లకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు రోజులలో పార్టీ అభివృద్ధికి అందరి సమన్వయంతో కృషి చేస్తానని బిజెపి పార్టీని గ్రామ గ్రామాన ప్రజలకు తీసుకువెళ్తానని కార్యకర్తల సమన్వయంతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని,మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తానని తెలిపారు.రాష్ట్రంలో పంపిణీ చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధాని మోడీ ఫోటో ప్రచురించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## అన్నాభావు సాఠే ఆశయాలు ఆదర్శనీయం

గాదిగూడ, ఆగస్టు 24(విజన్ ఆంధ్ర):మండలంలోని లోకారి బి గ్రామంలో అన్నాభావు సాఠే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా అన్నాభావు సాఠే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జెండా ఎగురవేసి జయంతి వేడుకలను ప్రారంభించారు.అన్నాభావు సాఠే మహారాష్ట్రకు చెందిన ప్రముఖ సాహితీవేత్త, ప్రజాకవి, సామాజిక చైతన్యవాది అని పలువురు పేర్కొన్నారు. తన రచనలు, పాటలు, కథల ద్వారా పేదలు, కార్మికులు, అణగారిన వర్గాల సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లారని తెలిపారు. సమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. యువత ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తనాజీ,పటేల్ రూప్‌దేవ్,ఉపసర్పంచ్ సత్యపాల్, అన్నాభావు యూత్ అధ్యక్షుడు వై. నావనాథ్, ఉపాధ్యక్షుడు ఈ.శశికాంత్‌తో పాటు గ్రామ పెద్దలు సాగురే పాండు, ప్రకాశ్, మాడవి భారత్, శివాజీ, దాత్త, గోవింద్,గణేష్, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆర్మూర్ శాఖ ఆధ్వర్యంలో పండగ సందర్భంగా ప్రజావాణిలో వినతి పత్రం..

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా ఆగస్ట్ 24 ( విజన్ ఆంధ్ర) : విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆర్మూర్ నగర శాఖ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా ప్రజావాణిలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది అలాగే రాష్ట్ర ప్రభుత్వం అన్ని గణేష్ మండపాలకు మరియు దుర్గామాత మండపాలకు అన్నిటికీ ఉచిత కరెంటు ఇవ్వాలని కోరడమైనది అలాగే ఎలక్ట్రిసిటీ అధికారులు అనవసరంగా మండపం నిర్వాహకులకు వేధించడం చేయవద్దని అలాగే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడమని విన్నవించడం జరిగింది అంతేకాకుండా రోడ్లపై గుంతలు ఏర్పడకుండా అలాగే మరమ్మత్తులు చేయాలని విద్యుత్ అంతరాయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కాకుండా సిబ్బందిని నియమించాలని నిమజ్జన సమయంలో రోడ్డు నుండి గుండ్ల చెరువు వరకు సరైన లైటింగ్ సదుపాయాలు మున్సిపాలిటీ నుండి క్రేన్లను అందుబాటులో ఉంచాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా



కార్యదర్శి గాజుల దయానంద్ గారు జిల్లా విశేష సంపర్క ప్రముఖ్ మరియు ఆర్మూర్ నగర ప్రబారి అల్జాపూర్ అక్షయ్ గారు నగర కార్యదర్శి కొంగి రవి గారు ఉపాధ్యక్షులు ప్రేమ్ గారు సత్సంగ్ ప్రముఖ్ సచిన్ గారు బజరంగ్ దళ్ సప్తహిక్ మిలన్ అరవింద్ బలోపాసాన సాయి ప్రచార ప్రముక్ అనురాగ్ రిషి లింబాద్రి శంకర్ మణికంఠ నిఖిల్ మరియు బజరంగ్ దళ్ విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# బెల్ట్‌షాపులపై నిఘా కరువు..

- నంగునూరు మండలంలో అక్రమ మద్యం విక్రయాలపై ప్రజావాణిలో ఫిర్యాదు.....
- గ్రామాల్లో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అక్రమ మద్యం విక్రయ కేంద్రాలు
- అధికారుల పర్యవేక్షణపై ప్రజల ప్రశ్నలు

నంగునూరు మండలం ఆగస్టు 24 విజన్ ఆంధ్ర : నంగునూరు మండలంలో బెల్ట్‌షాపులు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని, గ్రామాల్లో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అక్రమ మద్యం విక్రయ కేంద్రాలపై అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని నంగునూరు గ్రామానికి చెందిన రాగుల కనకయ్య ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. సోమవారం నంగునూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ఈ అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

మండలంలోని పలు గ్రామాల్లో అనధికారికంగా బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్నారని కనకయ్య ఆరోపించారు. ఎలాంటి నియంత్రణ లేకుండా మద్యం విక్రయాలు సాగుతుండటంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా మద్యం కొనుగోలు చేసే వినియోగదారుల నుంచి అధిక ధరలు వసూలు చేస్తున్నారని, దీంతో వారి జేబులు గుల్ల అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామాల్లో బెల్ట్‌షాపులు పెరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు సమర్థవంతంగా పర్యవేక్షించడం లేదనే భావన ప్రజల్లో నెలకొందని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి, మండలంలోని బెల్ట్‌షాపులపై సమగ్ర విచారణ నిర్వహించాలని కోరారు. బెల్ట్‌షాపుల నిర్వహణకు సంబంధించి నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడైనా మద్యం విక్రయాలు జరుగుతున్నట్లయితే వాటిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కనకయ్య డిమాండ్ చేశారు. గ్రామాల్లో మద్యం విక్రయాలపై నిరంతర తనిఖీలు నిర్వహించి, అక్రమంగా మద్యం విక్రయిస్తున్న కేంద్రాలను గుర్తించాలని కోరారు. అధికారులు కేవలం ఫిర్యాదులు వచ్చినప్పుడు మాత్రమే స్పందించకుండా, ముందస్తు పర్యవేక్షణతో అక్రమ మద్యం విక్రయాలను అరికట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. బెల్ట్‌షాపుల వ్యవహారంపై ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తే మండలంలోని మద్యం విక్రయాలపై స్పష్టత వస్తుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

**–ప్రజావాణిలో దరఖాస్తులు**

నంగునూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన



ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 9 దరఖాస్తులు అందాయి. వీటిలో రెవెన్యూ శాఖకు 5, హౌసింగ్ శాఖకు 2, పంచాయతీరాజ్ శాఖకు 1, ఎక్సైజ్ శాఖకు 1 దరఖాస్తు వచ్చినట్లు ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తామని, నిర్ణీత గడువులోపు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన చెప్పారు. ప్రతి సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తామని, గ్రామాల్లో ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో బెల్ట్‌షాపుల వ్యవహారం, గ్రామాల్లో పారిశుద్ధ్యం, ప్రజారోగ్య సమస్యలపై సంబంధిత శాఖలు సమన్వయంతో క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా ఎక్సైజ్ అధికారులు నంగునూరు మండలంలోని గ్రామాల్లో మద్యం విక్రయాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ వినిపిస్తోంది.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాజగోపాలపేట పాలిటెక్నిక్ కాలేజ్ ఎదుట నిరాహార దీక్ష

నంగునూరు మండలం ఆగస్టు 24 విజన్ ఆంధ్ర : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాజగోపాల్పేట్ పాలిటెక్నిక్ ఎదుట నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది ఈ దీక్షలో ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల రంజిత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న 97 జీవోను రద్దు చెయ్యాలని శక్తిపాలిసిన వెనక్కి తీసుకోవాలని వారు తెలిపారు ఇది తీసుకొస్తున్న శక్తి పాలసీలో పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను తొలగించే విధంగా ఉన్నదాన్ని బీటెక్ ఈసెట్ ద్వారా ఎంట్రెన్స్ రావాల్సింది ఇక్కడికి ఆగిపోతుందని వారు తెలిపారు విద్యార్థులకు ఇష్టం లేని శక్తి పాలసీని ఎందుకు తీసుకొస్తున్నారని దీని వల్ల వచ్చే లాభాలు కన్నా వచ్చే నష్టాలు ఎక్కువ ఉన్నాయని దీనివల్ల ఎగ్ ఇండియా స్కూల్ యూనివర్సిటీలో ఐటిఐ ఐటిసి తో కలపడం సరైన పద్ధతి కాదని వారు తెలిపారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి తీసుకువచ్చిన శక్తి పాలసీని జీవో నెంబర్ 97 ని రద్దు చేయాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా జిల్లా సహాయ కార్యదర్శి చెప్యల సంతోష్ జిల్లా నాయకులు సత్యవీర్ సాయి శంకర్ పృథ్వీరాజ్ సాయికుమార్ మణిదీప్ సాత్విక్ విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రజావాణికి అధికారుల 'గైర్హాజరు'

## - ప్రజా సమస్యలపై తీవ్ర నిర్లక్ష్యం!

## - 18 మందికి గాను 12 మందే హాజరు.. హౌసింగ్, కరెంట్, ఆర్ అండ్ బి అధికారుల డుమ్మా

మల్హర్, ఆగస్టు 24 విజన్ ఆంధ్ర : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు కొందరు గైర్హాజరయ్యారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమం పట్ల అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో మొత్తం 18 మంది మండల స్థాయి అధికారులు ఉండగా, కేవలం 12 మంది మాత్రమే విధులకు హాజరయ్యారు. మిగిలిన ఆరుగురు అధికారులు ముఖం చాటేశారు.ముఖ్యంగా ప్రజలకు నిత్యం అవసరమైన సేవలందించే హౌసింగ్ ఏఈ , ఎలక్ట్రిసిటీ ఏఈ, ఆర్ అండ్ బి అధికారి, ఐకేపీ, మరియు ఫారెస్ట్ ఆఫీసర్లు ఈ ప్రజావాణికి డుమ్మా కొట్టారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి హౌసింగ్ విభాగానికి ఈరోజు మూడు ముఖ్యమైన దరఖాస్తులు (అప్లికేషన్లు) రాగా, సదరు అధికారి అందుబాటులో లేకపోవడం గమనార్హం.ప్రజా సమస్యలను గాలికొదిలేసి, విధులకు గైర్హాజరైన ఈ ఆరుగురు అధికారులపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, ఉన్నతాధికారులకు నివేదిక పంపనున్నట్లు బాధ్యులు పేర్కొన్నారు.

# ఆగస్టు 25న సామూహిక వన మహోత్సవం విజయవంతం చేయాలి

## - ప్రతి గ్రామ పంచాయతీలో విస్తృతంగా మొక్కలు నాటాలి : అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మహబూబ్‌నగర్ : ఆగస్టు 25న జిల్లావ్యాప్తంగా నిర్వహించనున్న సామూహిక వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ జిల్లా అధికారులను, ఎంపీడీఓలను ఆదేశించారు. సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వెబెక్స్ సమావేశం ద్వారా జిల్లా అధికారులు, ఎం.పి.డి.ఓ లతో సామూహిక వన మహోత్సవం కార్యక్రమం ఏర్పాట్లపై సమీక్షించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని శాఖల అధికారులు ముందస్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని మంగళవారం నిర్వహించే వన మహోత్సవంలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ పూర్తి చేసి, సాయంత్రంలోగా సంబంధిత వెబ్‌సైట్‌లో వివరాలను అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో 50.82 లక్షల మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటివరకు 27.17 లక్షల మొక్కలు నాటినట్లు ఆయన తెలిపారు. మిగిలిన లక్ష్యాన్ని సాధించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రధానంగా సంక్షేమ శాఖలు, పరిశ్రమలు, ఫ్యాక్టరీలు, నీటిపారుదల, ఆర్‌అండ్‌బీ, ఎక్సైజ్, విద్యా సంస్థలు తదితర ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, ప్రజాప్రతినిధులను ఆహ్వానించి వారి భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు.

ప్రతి గ్రామ పంచాయతీలో నర్సరీలు, అటవీ శాఖ నర్సరీలు, డి.ఆర్.డి.ఎ ఆధ్వర్యంలోని నర్సరీల్లో అందుబాటులో ఉన్న మొక్కలను వినియోగించుకోవాలని తెలిపారు. ఎంపీడీఓలు తమ పరిధిలోని గ్రామ పంచాయతీల నర్సరీలను పరిశీలించి, ప్రతి గ్రామ పంచాయతీలో ప్లాంటేషన్ కార్యక్రమాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇటీవల జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో మొక్కలు నాటేందుకు అనుకూల వాతావరణం ఏర్పడిందని అదనపు కలెక్టర్ తెలిపారు. రానున్న రెండు మూడు రోజుల్లోనూ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ఆయా శాఖలు సాధారణ కార్యక్రమాలతో పాటు వన మహోత్సవంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.



మొక్కలు నాటే కార్యక్రమంలో సర్పంచ్‌లు, స్వచ్ఛంద సంస్థలు, యువత, ప్రజలను భాగస్వామ్యం చేసి విస్తృతంగా మొక్కలు నాటేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. నాటిన మొక్కల సంరక్షణకు కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అధికారులు, ఎం.పి.డి.ఓ లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 103 ఫిర్యాదులు



నిజామాబాద్, ఆగస్టు 24 : (విజన్ ఆంధ్ర )ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 103 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ భుజంగరావు తో పాటు ట్రైనీ కలెక్టర్ సురేష్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, డీపీఓ శ్రీనివాస్ రావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నేడు నిజామాబాద్‌లో గవర్నర్ పర్యటన

## ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, సీ.పీ

నిజామాబాద్, ఆగస్టు 24 :( విజన్ ఆంధ్ర ) రాష్ట్ర గవర్నర్ సి.శివ్ ప్రతాప్ శుక్లా మంగళవారం నిజామాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. హైదరాబాద్ నుంచి బయలుదేరి ఉదయం 10.20 గంటల సమయంలో నిజామాబాద్ కు చేరుకోనున్నారు. రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహం వద్ద జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు గవర్నర్ కు స్వాగతం పలుకుతారు. అక్కడి నుండి కట్టుదిట్టమైన బందోబస్తు మధ్యన కాన్వాయ్ ద్వారా ఉదయం 11.00 గంటలకు భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ కు చేరుకుని, నషా ముక్త్ భారత్ అభియాన్ (యాంటీ డ్రగ్స్ అవగాహన) కార్యక్రమంలో గవర్నర్ పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 12.15 గంటలకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయంలో సునహరీ మిట్టీ అభియాన్ కార్యక్రమంలో పాల్గొని పసుపు రైతులతో భేటీ అవుతారు. కార్యక్రమం ముగిసిన అనంతరం డిచ్‌పల్లి మండలం బర్దిపూర్-ధర్మారం శివారులోని పీహెచ్ఆర్ కన్వెన్షన్ లో అరవింద్ ధర్మపురి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమంలో గవర్నర్ పాల్గొనున్నారు. గవర్నర్ పర్యటన నేపథ్యంలో కలెక్టర్ భవేష్ మిశ్రా, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సోమవారం క్షేత్రస్థాయిలో పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. గవర్నర్ పర్యటించనున్న ప్రతీ చోట పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్, సీ.పీలు సమావేశమై గవర్నర్ పర్యటన ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ప్రోటోకాల్ ను పాటిస్తూ గవర్నర్ పర్యటనకు ఎక్కడ కూడా ఏ దశలోనూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, మెడికల్ టీం, 108, 104, ప్రత్యేక డాక్టర్ల బృందాను అందుబాటులో ఉంచాలని, వేదిక, సీటింగ్ ను సరి చూసుకోవాలని, తాగునీరు, శానిటేషన్ పక్కాగా ఉండాలని సంబంధిత అధికారులకు బాధ్యతలు పురమాయించారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ, గవర్నర్ పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత ఉంటుందని, ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. అనుమతి ఉన్న వారిని మాత్రమే గవర్నర్ కార్యక్రమాలకు హాజరయ్యేందుకు అనుమతిస్తామని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీ.ఆర్.ఓ గీత, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, ఆర్డీఓ రాజేంద్రకుమార్, ట్రైనీ ఆర్డీఓ సందీప్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ సహకార విభాగం కో-కన్వీనర్‌గా వేముల రత్నాకర్ రెడ్డి

నంగునూరు,ఆగస్టు 24 విజన్ ఆంధ్ర : సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం బద్దిపడగ గ్రామానికి చెందిన వేముల రత్నాకర్ రెడ్డిని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సహకార విభాగం కో-కన్వీనర్‌గా నియమించారు. ఈ మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు భైరి శంకర్ ముదిరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు.

పార్టీపై ఉన్న నమ్మకం, సహకార రంగంలో ఆయనకు ఉన్న అనుభవం, పార్టీ కార్యక్రమాల్లో చురుకైన భాగస్వామ్యాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ బాధ్యత అప్పగించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. సహకార రంగంలో రైతులు, పాడి రైతులు, స్వయం సహాయక సంఘాలు, గ్రామీణ ప్రజలకు సంబంధించిన అంశాలపై అవగాహన పెంచడంతో పాటు వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో సహకార విభాగం కీలక పాత్ర పోషించనుంది.

కో-కన్వీనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షుడు భైరి శంకర్ ముదిరాజ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాయకత్వం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ సహకార రంగంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సహకార సంఘాల అభివృద్ధి, రైతుల సమస్యలు, సహకార రంగం ద్వారా ప్రజలకు అందాల్సిన ప్రయోజనాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుని సహకార విభాగాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కృషి చేస్తానన్నారు.

రత్నాకర్ రెడ్డికి కొత్త బాధ్యతలు లభించడంపై నంగునూరు మండలానికి చెందిన బీజేపీ నేతలతో పాటు బద్దిపడగ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఆయన నియామకం పట్ల అభినందనలు తెలుపుతూ, సహకార విభాగాన్ని మండల స్థాయిలో మరింత క్రియాశీలంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. పార్టీ నాయకత్వం అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి మంచి పేరు తీసుకురావాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ తనను బీజేపీ సహకార విభాగం జిల్లా కో కన్వీనర్‌గా నియమించిన మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన రావు, బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులతో పాటు తన నియామకానికి సహకరించిన మండల బీజేపీ నేతలకు ధన్యవాదాలు తెలిపారు. వారి నమ్మకానికి అనుగుణంగా బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.





## ఉమామహేశ్వర ప్రాజెక్టు నిర్మాణంలో డిజైన్ మార్చాలని

# సిపిఎం పార్టీ ధర్నా

### ఆందోళనకారులను అరెస్టు చేసిన పోలీసులు

అచ్చంపేట ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర) : నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని బల్మూర్ మండల కేంద్రం సమీపంలో చేపడుతున్న ఉమామహేశ్వర ప్రాజెక్టు రిజర్వాయర్ నిర్మాణ పనుల్లో ప్రభుత్వం డిజైన్ మార్చాలని సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బల్మూర్ లో ధర్నా నిర్వహించారు ఈ క్రమంలో రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి జూపల్లి కృష్ణారావు ఎంపీ మల్లురవి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు బల్మూరుకు వస్తున్న సందర్భంగా పోలీసులు అడ్డుకొని ఆందోళన కారులను అరెస్టు చేశారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నరసింహ మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణంలో సన్న చిన్న కారు రైతులు భూములు కోల్పోతున్న సందర్భంలో వారికి సరైన న్యాయం చేయాలని రిజర్వాయర్ నిర్మాణం డిజైన్ మార్చాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు ఈ క్రమంలో పోలీసులు వారు చేస్తున్న ధర్నాను అడ్డుకొని ఆందోళనకారులను అరెస్టు చేశారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ నిర్మాణం లో తక్షణమే డిజైన్ మార్చి రైతులను ఆదుకోవాలని అన్నారు సిపిఎం నాయకులు అరెస్టుతో బల్మూరులో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది భూములు కోల్పోతున్న సన్నా చిన్న కారు రైతులను ఆదుకోవాలని బాధిత రైతులను సమీకరించి ఆందోళన దృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మల్లేష్ సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు సిపిఎం గ్రామ కార్యదర్శి బాబర్ ఎం డి లాల్ హైమద్ శ్రీరామ్ శ్రావణ్ కుమార్ కృష్ణయ్య అంజి బాలరాజు విష్ణు సిఐటి నాయకులు రాములు తదితరులు పాల్గొన్నారు

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు స్వస్తి పలకాలి

### -పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### -ప్లాస్టిక్ కవర్లకు బదులుగా జూట్, గుడ్డ సంచులు వినియోగించాలి

బాచుపల్లి ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర): సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణానికి, మానవ ఆరోగ్యానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని, ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని లయన్ అన్నెం కోటిరెడ్డి పిలుపునిచ్చారు. శేరిలింగంపల్లి రీజియన్ చైర్‌పర్సన్ లయన్ గుమ్మడిదల వెంకన్న, జోన్ చైర్‌పర్సన్‌ను లయన్ అన్నెం కోటిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్ల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయంగా పర్యావరణహితమైన గుడ్డ సంచులు, జూట్ బ్యాగులను వినియోగించాలని సూచించారు. రీజియన్ పరిధిలోని అన్ని లయన్స్ క్లబ్‌ల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు, సభ్యులకు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించి, ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ఉద్యమంలా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అనంతరం రీజియన్ చైర్‌పర్సన్, జోన్ చైర్‌పర్సన్‌లకు ఉచితంగా జూట్ బ్యాగులను అందజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా గవర్నర్ శ్రీమతి విజయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్యాబినెట్ సెక్రటరీ శ్రీ రామ్మోహన్ సౌభాగ్య, లయన్ మర్రి ప్రవీణ్‌కుమార్, జీఎంటీ కోఆర్డినేటర్ లయన్ ప్రఫుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శివ్వంపేటలో 'నక్షబాట' భూ సర్వేకు వర్షం ఆటంకం

### - సర్వే నంబర్ 207లో కొలతలు నిలిపివేసిన రెవెన్యూ అధికారులు

### - రెండు మూడు రోజుల్లో తిరిగి ప్రారంభిస్తామని వెల్లడి

చౌటకూర్, ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర) : చౌటకూర్ మండల పరిధిలోని శివ్వంపేట గ్రామంలో సోమవారం రెవెన్యూ అధికారులు చేపట్టిన భూ సర్వే ప్రక్రియ వర్షం కారణంగా నిలిచిపోయింది. గ్రామంలోని సర్వే నంబర్ 207 పరిధిలో నక్షబాట (బాట హద్దులు) నిర్ధారణ కోసం అధికారులు క్షేత్రస్థాయికి చేరుకుని కొలతలు ప్రారంభించేందుకు సన్నాహాలు చేశారు. అయితే, గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో పొలాల్లో వర్షపు నీరు చేరి నేల పూర్తిగా బురదమయంగా, తడిగా మారింది. దీంతో సర్వే పరికరాలతో కొలతలు వేయడం కష్టతరమై సర్వే ముందుకు సాగలేదు. వర్షం, తడి నేల కారణంగా కొలతల్లో కచ్చితత్వం దెబ్బతినే అవకాశం ఉండటంతో అధికారులు సర్వేను తాత్కాలికంగా నిలిపివేశారు. మరో రెండు రోజుల్లో తిరిగి సర్వే: ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు స్థానిక రైతులతో మాట్లాడారు. ప్రస్తుతం నేల ఆరిన తర్వాత మాత్రమే స్పష్టమైన కొలతలు సాధ్యమవుతాయని, వాతావరణం అనుకూలిస్తే మరో రెండు, మూడు రోజుల్లో తిరిగి నక్షబాట సర్వేను పూర్తి చేస్తామని స్పష్టం



చేశారు. హద్దులు తేలుతాయని రైతుల ఎదురుచూపు: నక్షబాట కొలతలు పూర్తయితే భూ వివాదాలు పరిష్కారమై, తమ పొలాలకు స్పష్టమైన హద్దులు తేలుతాయని స్థానిక రైతులు పేర్కొన్నారు. సర్వేను త్వరితగతిన పూర్తి చేసి సమస్యను పరిష్కరించాలని ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ సిబ్బంది, సర్వేయర్లు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో బీజేపీ మెగా కార్యశాల

### - ఎస్ ఐ ఆర్ పై శ్రేణులకు దిశానిర్దేశం

### - ఓటర్ల జాబితా సవరణే లక్ష్యం

### - బూత్ స్థాయి నుంచి పకడ్బందీగా పనిచేయాలి: తల్లోజు ఆచారి



ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో, విజన్ ఆంధ్ర, ఆగస్టు 23 : కల్వకుర్తి మండల బీజేపీ శ్రేణులు కదం తొక్కాయి. మండల అధ్యక్షుడు మట్ట నరేష్ గౌడ్ అధ్యక్షతన పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఎస్ ఐ ఆర్ - ప్రత్యేక సమగ్ర సవరణ పై విస్తృత స్థాయి కార్యశాల దద్దరిల్లింది.

ఈ కార్యశాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి కార్యకర్తల్లో నూతనోత్సాహం నింపారు. ఎస్ ఐ ఆర్ అంటే ఏమిటి? బూత్ ఎస్ఐఆర్ స్థాయిలో బిఎల్ఏ-2 లు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు ఎలా పనిచేయాలి? ఓటర్ల జాబితాలో నకిలీ ఓట్లను ఎలా తొలగించాలి? అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు ఎలా నమోదు చేయాలి? అనే అంశాలపై ఆయన సుదీర్ఘంగా దిశానిర్దేశం చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకమని, అందుకే ఎస్ఐఆర్ ను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఎస్ఐఆర్ విస్తృత కార్యశాల ఇన్చార్జి రాంభూపాల్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గ ప్రసాద్, నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ హాజరై కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు కృష్ణ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు సురేందర్ గౌడ్, శేఖర్ రెడ్డి, రహమతుల్లా, మండల ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, ఉపాధ్యక్షుడు బాలకృష్ణ, అంజన్ రెడ్డి, బాలరాజు గౌడ్, లింగా రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులు కిరణ్ కుమార్ రెడ్డి, బీసీ మోర్చా అధ్యక్షులు కృష్ణయ్య, ఎస్టీ మోర్చా అధ్యక్షులు మోహన్ నాయక్, బి శంకర్ గౌడ్, సురేష్ గౌడ్, వెంకటేష్, శివ తదితర ముఖ్య నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, బూత్ అధ్యక్షులు, ఎస్ఐఆర్ శక్తి కేంద్ర ఇన్చార్జిలు, బిఎల్ఏ-2 లు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 22-ఏ భూమికి మైనింగ్ లీజు?.. రికార్డులపై విచారణకు ఆదేశం

కడ్తల్ ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర) : ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 304 భూమి విషయంలో వివాదం నెలకొంది. ప్రభుత్వ భూమిగా, గ్రామ ఉమ్మడి భూమిగా ఉన్న భూమిని ఓ ప్రైవేట్ సంస్థకు మైనింగ్ లీజు ఇచ్చే సమయంలో పట్టా భూమిగా చూపించారంటూ గ్రామస్థులు, రైతులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై స్పందించిన అడిషనల్ కలెక్టర్ పూర్తి స్థాయిలో విచారణ జరిపి సమగ్ర నివేదిక అందించాలని ఆమనగల్లు తహశీల్దార్‌ను ఆదేశించారు. గ్రామస్థుల వివరాల ప్రకారం.. సర్వే నంబర్ 304లోని భూమి పాత రెవెన్యూ రికార్డుల్లో ప్రభుత్వ భూమిగా నమోదై ఉందని, ఇందులో కొంత భూమిని నిరుపేదలకు అసైన్డ్ చేసినట్లు తెలిపారు. అలాగే భూమి అన్యాక్రాంతం కాకుండా సదరు సర్వే నంబర్‌ను 22-ఏ నిషేధిత జాబితాలో చేర్చినట్లు పేర్కొన్నారు. అయితే 2025లో ఓ ప్రైవేట్ సంస్థకు రఫ్ స్టోన్, రోడ్ మెటల్ క్వారీ కోసం మైనింగ్ లీజు మంజూరు చేసిన సమయంలో సదరు భూమిని 'ప్రైవేట్ పట్టా భూమి'గా చూపించారనే ఆరోపణలు ఉన్నాయి. 22-ఏ జాబితాలో ఉన్న భూమికి పట్టా భూమిగా మైనింగ్ లీజు ఎలా మంజూరైందనే అంశంపై స్పష్టత ఇవ్వాలని గ్రామస్థులు కోరుతున్నారు. భూ రికార్డుల్లో మార్పులు జరిగాయా? ప్రభుత్వ భూమి స్వభావం మార్చారా? నిబంధనలకు విరుద్ధంగా ఎంట్రీలు చేశారా? అనే అంశాలపై సమగ్ర విచారణ చేపట్టాలని ఫిర్యాదుదారులు కోరారు. తెలంగాణ భూసేవల చట్టం, 1317 ఫస్లీ సెక్షన్ 166-బి, ధరణి,



2020 ఆర్ఓఆర్ చట్టాల నిబంధనలు ఉల్లంఘించారా అనే విషయాన్ని కూడా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.

**- రికార్డుల ను పరిశీలన**

అడిషనల్ కలెక్టర్ ఆదేశాలతో సర్వే నంబర్ 304కు సంబంధించిన పూర్తి భూ వివరాలను తహశీల్దార్ పరిశీలించనున్నారు. భూమికి పట్టా హక్కులు ఉన్నాయా, ప్రస్తుతం 22-ఏ జాబితాలో ఉందా, రికార్డుల్లో ఏమైనా మార్పులు జరిగాయా అనే అంశాలను నిర్ధారించనున్నారు. బేస్ రికార్డుల నుంచి ఇప్పటివరకు ఉన్న పహాణీలు, రెవెన్యూ రికార్డులను పరిశీలించి సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వ భూములను కాపాడాలని, విచారణలో అక్రమాలు బయటపడితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆకుతోటపల్లి గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# లింగాపూర్ నూతన ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన సుధీర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకుల సన్మానం

లింగాపూర్, ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర ) : లింగాపూర్ మండల్ నూతన ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన సుధీర్ రెడ్డికి లింగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాదవ్ రమేష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, చవాన్ సునీల్, చిరంజీవి,రాథోడ్ బలిరామ్, శేషు నారాయణ,జాదవ్,బాబు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కోయిలకొండ నూతన తహసీల్దార్‌గా దీపక్ రావు బాధ్యతల స్వీకరణ

**- మధ్యవర్తులను నమ్మొద్దు**

**- నేరుగా నా దగ్గరకు రండి: తహసీల్దార్ పి.దీపక్ రావు**



కోయిలకొండ, విజన్ ఆంధ్ర,ఆగస్టు 23: కోయిలకొండ మండల నూతన తహసీల్దార్ గా పి. దీపక్ రావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు తమకు ఏ సమస్య ఉన్నా మధ్యవర్తులను, దళారులను ఆశ్రయించకుండా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కుల ధ్రువీకరణ పత్రాల జారీపై ఆయన కీలక సూచనలు చేశారు. కుల ధ్రువీకరణ పత్రం కావాలంటే తప్పనిసరిగా తండ్రి కుల ధ్రువీకరణ పత్రాన్ని జతపరచాలని స్పష్టం చేశారు. ఒకవేళ తండ్రి కుల ధ్రువీకరణ పత్రం లేని పక్షంలో, తమ కుల సంఘం నుంచి కులానికి సంబంధించిన రాతపూర్వక ధ్రువీకరణ పత్రాన్ని తీసుకువస్తేనే జారీ చేసేందుకు వీలుంటుందని తెలిపారు. మండల అభివృద్ధిలో, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధులు, మండల ప్రజలందరూ తనకు సహకరించాలని తహసీల్దార్ దీపక్ రావు కోరారు.

# పండుగలు భక్తి,శ్రద్ధలతో జరుపుకోవాలి

**- పీస్ కమిటీ సమావేశంలో ఎస్సై పోచయ్య**

మెదక్/రేగోడ్ ఆగస్టు 24(విజన్ ఆంధ్ర ): రేగోడు మండల పోలీస్ స్టేషన్ నందు సోమవారం పీస్ కమిటీ సమావేశాన్ని గ్రామ, మండల పెద్దలతో మిలాద్ ఉన్ నబి పండగ సందర్భంగా ఎస్సై పోచయ్య సమావేశం నిర్వహించారు.ప్రతి ఒక్కరు పండుగలను భక్తి,శ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని వివిధ మత పెద్దలకు తెలియజేశారు.ప్రజలు పోలీస్ సిబ్బందికి సహకరించాలని అన్నారు.



# కొత్తకోట ఆర్టీసీ బస్టాండ్ సమస్యలపై డిపో మేనేజర్‌కు వినతి పత్రం ఇచ్చిన గౌనికాడి రాములు యాదవ్

## - బీసీ కులాల ఐక్య వేదిక కన్వీనర్

కొత్తకోట ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర) : కొత్తకోట: కొత్తకోట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు డిమాండ్ చేశారు.

ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలు సక్రమంగా అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా బస్టాండ్ పరిసరాల్లో వర్షం, ఎండ సమయంలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్‌లో తాగునీరు, కూర్చునే సౌకర్యం, మరుగుదొడ్లు, షెడ్లు, పారిశుధ్యం వంటి మౌలిక వసతులను మెరుగుపరచాలని కోరారు. అలాగే బస్సుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేకుండా బస్టాండ్‌ను క్రమబద్ధీకరించాలని విజ్ఞప్తి చేశారు. కొత్తకోట పట్టణం చుట్టుపక్కల గ్రామాలకు ప్రధాన రవాణా కేంద్రంగా ఉన్నందున ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు ఆర్టీసీ బస్టాండ్‌ను వినియోగిస్తున్నారని, అందువల్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సమస్యలపై సంబంధిత



ఆర్టీసీ అధికారులు తక్షణమే స్పందించి, ప్రయాణికులకు సురక్షితమైన మరియు సౌకర్యవంతమైన బస్టాండ్ వాతావరణం కల్పించాలని వారు డిమాండ్ చేశారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో హోటల్ కురుమూర్తి ముంత శివ శంకర్ యాదవ్ విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ఎస్ఐఆర్‌పై బీజేపీ విస్తృత కార్యశాల

**- కార్యకర్తలకు తల్లోజు ఆచారి దిశానిర్దేశం**

**- బూత్ స్థాయి నుంచి సమర్థవంతంగా నిర్వహించాలని సూచన**

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), ఆగస్టు 24 : కల్వకుర్తి మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మట్ట నరేష్ గౌడ్ అధ్యక్షతన ఎస్ఐఆర్ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై బీజేపీ మండల స్థాయి విస్తృత కార్యశాల నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యుడు తల్లోజు ఆచారి హాజరై కార్యకర్తలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ పలు సూచనలు, దిశానిర్దేశం చేశారు. బూత్ స్థాయిలో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి, ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు.

ఎస్ఐఆర్ విస్తృత కార్యశాల ఇన్‌చార్జి రాంభూపాల్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మొగిలి దుర్గ ప్రసాద్, నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ, సీనియర్ నాయకులు కృష్ణ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు సురేందర్ గౌడ్, ఎన్. శేఖర్ రెడ్డి, రహమతుల్లా, మండల ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, మండల ఉపాధ్యక్షులు బాలకృష్ణ, అంజన్ రెడ్డి, బాలరాజు గౌడ్, లింగారెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కిరణ్ కుమార్ రెడ్డి, బీసీ మోర్చా మండల అధ్యక్షుడు కృష్ణయ్య, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. బీజేపీ ముఖ్య నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, బూత్ అధ్యక్షులు, ఎస్ఐఆర్ శక్తి కేంద్ర ఇన్‌చార్జిలు, బూత్ స్థాయి ఏజెంట్లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు రెయిన్‌కోట్లు పంపిణీ

**-ప్రజా సమస్యలే లక్ష్యంగా జర్నలిస్టులు..**

**- రెయిన్‌కోట్లతో సహకారం**

పెబ్బేరు, ఆగస్టు 24 విజన్ ఆంధ్ర : వర్షాకాలంలో గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టుల సేవలను గుర్తిస్తూ పెబ్బేరు మొదటి వార్డు సభ్యుడు సుబ్రమణ్యాచారి జర్నలిస్టులకు రెయిన్‌కోట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతికూల వాతావరణ పరిస్థితులను సైతం లెక్కచేయకుండా జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్నారని అన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య జర్నలిస్టులు వారధిగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. వర్షంలోనూ వార్తా సేకరణకు వెళ్తున్న జర్నలిస్టులకు చిన్న సహకారంగా రెయిన్‌కోట్లు అందజేస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టులు మాట్లాడుతూ.. తమ వృత్తిని గౌరవిస్తూ రెయిన్‌కోట్లు అందజేయడం అభినందనీయమని అన్నారు. వర్షాకాలంలో వార్తా సేకరణకు ఇవి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల సంఘం ప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పశువైద్య సేవలు అందుబాటులోకి తేవాలి



పెబ్బేరు ఆగస్టు 24 విజన్ ఆంధ్ర : మండలంలోని పలు గ్రామాల్లో పశువులు, గొర్రెలు, మేకలు తదితర మూగజీవాలు అనారోగ్యంతో మృత్యువాత పడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏటా గొర్రెలు పెద్ద సంఖ్యలో మృతి చెందడంతో పశుపోషకులు తీవ్రంగా నష్టపోతున్నారని గ్రామానికి చెందిన రైతు ముంత శివయాదవ్ సోమవారం వనపర్తి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేశారు.సకాలంలో పశువైద్యం అందకపోవడంతోనే వ్యాధులు ముదిరి పశువులు, గొర్రెలు, మేకలు మృత్యువాత పడుతున్నాయని రైతులు పేర్కొన్నారు. మండలంలోని గ్రామాలకు కనీస ప్రాథమిక పశువైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం వెంటనే వెటర్నరీ వైద్యులను నియమించాలని కోరారు.వైద్యులు గ్రామాలను క్రమం తప్పకుండా సందర్శించి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన మందులు, టీకాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. పశువులు, గొర్రెలు, మేకలపై ఆధారపడి జీవిస్తున్న రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుని తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు.

# ప్రజా సమస్యల కోసమే ప్రజావాణి

ఆగస్టు 24 విజన్ ఆంధ్ర మాగనూర్ : మండలం ప్రజా సమస్యల కోసమే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసులు అన్నారు. సోమవారం మాగనూర్ మండల కేంద్రంలో ప్రజావాణి కార్యక్రమానికి మూడు ఫిర్యాదులు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో 1 రెవెన్యూ శాఖ,2 ఎక్సైజ్ శాఖ,3 ఇరిగేషన్ శాఖ కు సంబంధించిన దరఖాస్తులను ప్రజల నుంచి స్వీకరించినట్లు తెలిపారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను ఆయా శాఖ అధికారులకు వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రజల సమస్యల కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని చేపడుతుందని ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, ఎమ్మార్వో అబ్దుల్ రహిమాన్ పాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాలలో చైర్‌పర్సన్ ఆకస్మిక తనిఖీ

● మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని విద్యార్థుల ఫిర్యాదు
● పాఠశాల ఆవరణలో చెత్తపై ప్రిన్సిపాల్‌పై ఆగ్రహం

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), ఆగస్టు 24 : కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని జేపీ నగర్ వద్ద ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలను సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న వసతులు, భోజనం నాణ్యత, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అనే విషయాలను విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని విద్యార్థులు చైర్‌పర్సన్ దృష్టికి తీసుకువచ్చారు.
దీంతో స్పందించిన చైర్‌పర్సన్ ఈ విషయాన్ని సంబంధిత ఉన్నతాధికారి ఆర్‌సీఓ దృష్టికి ఫోన్ ద్వారా తీసుకెళ్లారు. అనంతరం పాఠశాల ఆవరణలో చెత్త పేరుకుపోయి ఉన్న విషయాన్ని పరిశీలించారు. కనీసం స్థానిక కౌన్సిలర్, మున్సిపల్ సిబ్బందికి సమాచారం ఇవ్వకుండా పాఠశాల ఆవరణలో చెత్త పేరుకుపోయేలా చేయడంపై పాఠశాల ప్రిన్సిపాల్‌పై చైర్‌పర్సన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన వసతులు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
ఈ తనిఖీలో మున్సిపల్ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, కౌన్సిలర్లు హుమ్లి హన్మ నాయక్, కుడుముల అప్పిత చంద్రకాంత్ రెడ్డి, పడకంటి వెంకటేష్, దున్న సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షంలో పాలిటెక్నిక్ విద్యార్థుల నిరసన

## 97 జీవో నెంబర్ ను రద్దు చేయాలి...

## శక్తి పాలసీని వెనక్కి తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలి....

సంగారెడ్డి డెస్క్, విజన్ ఆంధ్ర, ఆగస్టు 24: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ప్రైవేటీకరణ ను చేసేందుకు తీసుకువచ్చిన జీవో నెంబర్ 97 ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మెదక్ పాలిటెక్నిక్ కళాశాల వద్ద వర్షంలో విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కళాశాల నుంచి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కార్తీక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం శక్తి పాలసీ తీసుకుని వచ్చి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు అన్యాయం చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాల గడుస్తున్నా రాష్ట్రానికి విద్య శాఖ మంత్రి లేకపోవడం బాధాకరమన్నారు. పాలిటెక్నిక్ కళాశాల ఉన్నటువంటి కోర్సులను ఎత్తివేసి టాటా కంపెనీ కి 4000 కోట్లకు ఒప్పందం కుదుర్చుకొని విద్యార్థులకు తీరని అన్యాయాన్ని కలిగిస్తుదని అన్నారు. పాలిటెక్నిక్ కళాశాలను ప్రైవేటీకరణ చేసే నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని వాడు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా లు, రాస్తారోకోలు చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కార్యదర్శి సంతోష్, శ్రీవిద్య సోని తదితరులు పాల్గొన్నారు.



# 10 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఇంజనీర్ కు వినత పత్రాన్ని అందజేసిన అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ విజయుడు

అల్లంపూర్: విజన్ ఆంధ్ర పత్రిక ఆగస్టు 24 : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని ఉట్కూర్-1, ఉట్కూర్-2, క్యాతూర్-1, క్యాతూర్-2 లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు చెందిన 8 ట్రాన్స్‌ఫార్మర్లు చోరీకి గురయ్యాయని అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ విజయుడు గారు తెలిపారు. అలాగే దుండగులు ట్రాన్స్‌ఫార్మర్లలోని రాగి తీగలు, ఆయిల్ ఎత్తుకెళ్లడంతో పంప్ హౌస్‌లు పనిచేయకుండా పోయాయి. అలాగే ఎమ్మెల్యే మాట్లాడుతూ, కృష్ణానదిలో నీరు ఉన్నప్పటికీ విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో సుమారు 10 వేల ఎకరాలకు సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని. ఈ నేపథ్యంలో నష్టపోయిన చోట వెంటనే కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయడానికి అత్యవసరంగా నిధులు మంజూరు చేయాలని కోరుతూ నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్‌కు ఎమ్మెల్యే వినతిపత్రం అందజేసి, తక్షణమే స్పందించి సాగునీటి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే గారు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ! పెండింగ్ పనులను పూర్తి చేయాలని దీంతో పాటు 99 మరియు 100వ ప్యాకేజీల కింద పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే చేపట్టి రైతులకు సాగునీరు అందించాలని విజ్ఞప్తి చేశారు. చిన్నంపల్లె రిజర్వాయర్ కింద ఉన్న ఆయకట్టుకు మరియు ఫీడర్ కెనాల్స్‌కు సాగునీరు సజావుగా అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మహా ధర్నాకు అనుమతి ఇవ్వండి

## = 27న ఉద్యోగుల మహా ధర్నా

## = అనుమతి కోరిన టీజీజేఏసీ

ఇబ్రహీంపట్నం,ఆగస్టు 24(విజన్ ఆంధ్ర ) : ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రేపు ఉదయం 11 గంటలకు తలపెట్టిన మహా ధర్నా కార్యక్రమానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ టీజీజేఏసీ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి, ఫ్యూచర్ సిటీ జాయింట్ కమిషనర్ హరిచందనకు వినతిపత్రాలు సమర్పించారు. టీజీజేఏసీ చైర్మన్ ఊటు యశ్వంత్ ఆధ్వర్యంలో నాయకులు అధికారులను కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా టీజీజేఏసీ చైర్మన్ ఊటు యశ్వంత్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. టీజీజేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్‌రావు, కార్యవర్గం తీసుకున్న నిర్ణయం మేరకు రంగారెడ్డి జిల్లాలోని అన్ని వర్గాల ఉద్యోగుల అభీష్టం మేరకు మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.



ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అన్ని భాగస్వామ్య సంఘాల ఆధ్వర్యంలో మహా ధర్నాను శాంతియుతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కొంగర కలాన్‌లోని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మహా ధర్నా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీజీజేఏసీ నాయకులు శ్రీనివాసరావు, రంగయ్య, ఆనంద్‌సింగ్, గోపాల్‌నాయక్, వాణి శ్రీదేవి, అన్నపూర్ణ, తేజ, గౌస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజానికి క్రీడలే మార్గం

## = యువతను క్రీడల వైపు మళ్లించడమే లక్ష్యం
## = ఇబ్రహీంపట్నంలో మహా క్రీడా సంబరాలకు శ్రీకారం
## = వాలీబాల్, ఖోఖో పోటీలకు భారీ ఏర్పాట్లు
## = డ్రగ్స్‌కు దూరంగా.. క్రీడలకు దగ్గరగా ఉండాలి
## = క్రీడలతో శారీరక దృఢత్వం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయి
## = బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి

ఇబ్రహీంపట్నం ,ఆగస్టు 24(విజన్ ఆంధ్ర ): సాయి కీర్తన్ రెడ్డి లెగసీ ట్రస్ట్ నిర్వహణలో బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం డివిజన్‌లో మహా క్రీడా సంబరాలకు గత వారం బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి శ్రీకారం చుట్టారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వాలీబాల్, ఖోఖో తదితర క్రీడా పోటీలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచే యువతకు మంచి వేదిక కల్పించడంతో పాటు వారిలో పోటీతత్వం, క్రమశిక్షణ, జట్టుగా పనిచేసే నైపుణ్యాలను పెంపొందించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం డివిజన్ పరిధిలోని యువత పెద్ద సంఖ్యలో క్రీడా పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని వారు పిలుపునిచ్చారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని, పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.
ఈ సందర్భంగా బూడిద రామ్‌రెడ్డి మాట్లాడుతూ.. యువత డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. యువతను చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా క్రీడల వైపు మళ్లించాలనే ఉద్దేశంతోనే మహా క్రీడా సంబరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని అన్నారు. ప్రతి యువకుడు తన సమయాన్ని సద్వినియోగం చేసుకుని క్రీడలు, విద్య, సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని బూడిద రామ్‌రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నర్సింహారెడ్డి , బిఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..





# విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

## – ఎస్‌హెచ్ఓ కట్టా నరేందర్‌రెడ్డి

చేవెళ్ల, ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర): విద్యార్థులు సైబర్ మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని చేవెళ్ల ఎస్‌హెచ్ఓ కట్టా నరేందర్‌రెడ్డి సూచించారు. చేవెళ్ల చైతన్య డిగ్రీ కళాశాలలో సోమవారం పోలీసులు విద్యార్థులకు సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలు, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్ఓ కట్టా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ... డిజిటల్ మాధ్యమాలను వినియోగించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, వాటి వల్ల కలిగే అనర్థాలను తెలుసుకోవాలని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, వేగంగా వాహనాలు నడపవద్దని తెలిపారు. డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగించడం ప్రమాదకరమని, రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సి. కోటేశ్వర్‌రావు, పోలీసు సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అవయవదానంతో బాల్‌రాజ్ చిరస్మరణీయం

దౌల్తాబాద్, ఆగస్టు 24(విజన్ ఆంధ్ర): బ్రెయిన్ స్ట్రోక్‌తో మూడు రోజులుగా సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన డీఆర్‌డీఏ కమ్యూనిటీ కోఆర్డినేటర్ బాల్‌రాజ్ మృతదేహానికి సిద్దిపేట అడిషనల్ డీఆర్‌డీఓ సుధీర్ నివాళులర్పించారు. బాల్‌రాజ్ మరణానంతరం అవయవదానం చేసి పలువురి జీవితాల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఆయన కుటుంబానికి శాఖ తరఫున అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో దౌల్తాబాద్ ఏపీఎం మహిపాల్‌తో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# బుగ్గ రాజరాజేశ్వరస్వామికి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ప్రత్యేక పూజలు

బెల్లంపల్లి ఆగస్టు 24 విజన్ ఆంధ్ర : శ్రావణమాసం సందర్భంగా శ్రీ బుగ్గ రాజరాజేశ్వరస్వామి దేవాలయంలో బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకుని నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు చేశారు.

ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. శ్రావణమాసంలో స్వామివారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని, నియోజకవర్గ ప్రజలపై శ్రీ బుగ్గ రాజరాజేశ్వరస్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని దుర్గం చిన్నయ్య కోరుకున్నారు.

శ్రావణమాసం సందర్భంగా ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

కార్యక్రమంలో కౌన్సిలర్ రాజ్‌కుమార్, మాజీ జడ్పీ వైస్‌చైర్మన్ సత్యనారాయణ, మాజీ ఎంపీపీ సుభాష్‌రావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గణేష్‌గౌడ్, నియోజకవర్గ అధికార ప్రతినిధి లక్ష్మణ్, నాయకులు అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా నడుస్తున్న గ్లోబల్ మైండ్ పాఠశాలను సీజ్ చేయాలి

**-అనుమతి లేని పాఠశాల ఫ్లెక్సీలను తొలగించిన విద్యార్థి సంఘ నాయకులు**

**-పాఠశాల ఎదుట విద్యార్థి సంఘాల ధర్నా**

**-స్పందించిన విద్యాశాఖ అధికారులు వెంటనే గ్లోబల్ మైండ్ పేరును తొలగించాలని ఆదేశాలు జారీ చేసిన ఎంఈఓ**

**- ఆందోళనకు దిగిన విద్యార్థి సంఘ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు**

భూపాలపల్లి జిల్లా ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర ) పట్టణ కేంద్రంలోని అనుమతులు లేకుండా గ్లోబల్ మైండ్ పేరుమీద పాఠశాల నడిపిస్తున్న యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, వెంటనే ఆ పాఠశాలను సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్, బిఆర్ఎస్వి విద్యార్థి సంఘ నాయకులు పాఠశాల ఎదుట ధర్నా చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాతుకు.ప్రవీణ్ కుమార్, బిఆర్ఎస్వి జిల్లా ఇంచార్జ్ కోలోజు దిలీప్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ మాట్లాడుతూ విద్యార్థులను తల్లిదండ్రులను జిల్లా విద్యాశాఖ అధికారులను మోసం చేస్తూ గుర్తింపు పొందిన పాఠశాల పేరు కాకుండా హైదరాబాద్ కు చెందిన గ్లోబల్ మైండ్ పాఠశాల పేరు పెట్టి పాఠశాల నడిపించడం నిబంధనలకు విరుద్ధమని వారన్నారు. పాఠశాలలో పనిచేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ కు జీతాలు ఇవ్వకుండా ఇబ్బందుల గురిచేస్తుందని తెలిపారు. రెండు రోజుల క్రితం యాజమాన్యం జీతాలు ఇవ్వటం లేదని టీచర్లు, ఆయమ్మలు పాఠశాలకు తాళం వేసి, తరగతులు నిర్వహించకుండా నిరసన తెలిపారని అన్నారు. తరచూ విద్యార్థులకు పాఠశాల బంద్ కావడం వల్ల తరగతులు మిస్ అవుతున్నారని, విద్యార్థులు అనేక ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. విద్యార్థి సంఘాల ఆందోళనకు దిగివచ్చిన విద్యాశాఖ అధికారులు వెంటనే ఆ స్కూలుకు సంబంధించిన పాఠశాల పేరు కాకుండా గ్లోబల్ మైండ్ పాఠశాల పేరు మీద ఉన్న ఫ్లెక్సీలను తొలగించారు. స్కూల్ వ్యాన్ మీద పేర్లను తొలగించాలని అనుమతి ఉన్న పాఠశాల పేరును కాకుండా ఇతర పాఠశాల పేరు పెట్టుకొని నడిపిస్తే చర్యలు తీసుకుంటామని మండల విద్యాశాఖ అధికారి దేవా నాయక్ తెలిపారు.

# మౌళిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ ధ్యేయం

**--రూ. 2.89 కోట్లతో రోడ్డు పనులు ప్రారంభం**

**-- రెండు గ్రామాల కల నెరవేరిందన్న సర్పంచ్ సందెల సుజాత**

**--హాజరైన మాజీ డీసీసీ అధ్యక్షురాలు, ఆర్టీఏ మెంబర్**

లక్షెట్టిపేట్ ఆగష్టు, 24( విజన్ ఆంధ్ర ) గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ ధ్యేయమని కొత్త కొమ్ముగూడెం సర్పంచ్ సందెల సుజాత అన్నారు. సోమవారం మండలంలోని కొత్త కొమ్ముగూడెం నుంచి దౌడపల్లి వరకు సుమారు రూ 2.89 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బీటీ, సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, ఆర్టీఏ మెంబర్ అంకతి శ్రీనివాస్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుజాత మాట్లాడుతూ రెండు గ్రామాల మధ్య సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. ఈ రోడ్డు నిర్మాణంతో కొత్త కొమ్ముగూడెం, దౌడపల్లి గ్రామాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రోడ్లు ఎంతో కీలకమని, ప్రజలకు మెరుగైన మౌళిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మంచిర్యాల నియోజకవర్గంలో ఉన్న ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. అదే విధంగా మాజీ డీసీసీ అధ్యక్షురాలు సురేఖమ్మ



సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామని తెలిపారు. అనంతరం సురేఖమ్మను శాలువాతో సర్పంచ్ దంపతులు సందేల సుజాత -సురేష్ లు ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,సర్పంచ్ నలిమెల రాజు, పట్టణ అధ్యక్షులు సయ్యద్ షాహిద్ అలీ, జిల్లా ఆర్టీపీఆర్ఎస్ అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి, మండల వైస్ ప్రెసిడెంట్ కందుల మోహన్, జిల్లా నాయకులు పూర్ణచంద్రరావు, బియ్యాల తిరుపతి, మండల మాజీ అధ్యక్షులు పింగిలి రమేష్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, ఉప సర్పంచ్ బొప్పు సుమన్ , కౌన్సిలర్లు, సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# టేక్మాల్ చెరువు కట్ట భద్రతపై క్షణ క్షణం భయం భయం!

టేక్మాల్ ఆగస్టు 24: (విజన్ ఆంధ్ర) టేక్మాల్ గ్రామంలోని పెద్ద చెరువు కట్టకు వరద నీటి ఉధృతి కారణంగా కోతలు ఏర్పడి ప్రమాదకరంగా మారుతోంది. భారీ వర్షాలతో చెరువులోకి నీటి ప్రవాహం పెరగడంతో కట్ట పలు ప్రాంతాల్లో దెబ్బతింటూ, మట్టి కొట్టుకుపోతోంది. దీంతో కట్టకు మరింత నష్టం జరిగితే చెరువు కట్ట తెగిపోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెద్ద చెరువు కట్ట పరిస్థితిపై గతంలో పలుమార్లు వార్త కథనాలు ప్రచురితమైనప్పటికీ గ్రామ సర్పంచ్, సంబంధిత అధికారులు స్పందించకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం ముంచుకొచ్చే వరకు అధికారులు స్పందించకుండా నిర్లక్ష్యం చేయడం సరికాదని స్థానికులు అంటున్నారు.

కట్ట బలహీనంగా మారిన ప్రాంతాల్లో వెంటనే రక్షణ చర్యలు చేపట్టి, అవసరమైన చోట మట్టితో పాటు రాళ్లను ఏర్పాటు చేసి కట్టను పటిష్టం



చేయాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే చెరువు కట్టను అధికారులు స్వయంగా పరిశీలించి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రమాదం జరిగిన తర్వాత స్పందించకుండా, ముందుగానే చర్యలు తీసుకోవాలని టేక్మాల్ గ్రామ ప్రజలు సర్పంచ్, అధికారులను కోరుతున్నారు.



## ఆత్మలింగేశ్వర మందిరములో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు...

బోధన్,ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని బైపాస్ రోడ్డు పాండు చెరువు ఒడ్డున గల ప్రసిద్ధ శ్రీ ఆత్మలింగేశ్వరాలయంలో శ్రావణమాస రెండవ సోమవారం సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు కొప్పాక శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, బిల్వార్చనలు, రుద్రాభిషేకాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

శ్రావణమాసంలో పరమశివుడిని భక్తిశ్రద్ధలతో ఆరాధించడం ద్వారా కుటుంబంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, అష్టఐశ్వర్యాలు, సౌభాగ్యం కలగాలని భక్తులు ప్రార్థించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు .

## భరతనాట్యంలో ధన్విశ్రీ, శ్రీక్షిత ప్రతిభ

**- 'శ్రీ చక్రి పద్మ' పురస్కారం**

బెల్లంపల్లి ఆగస్టు 24 విజన్ ఆంధ్ర : భరతనాట్యంలో బెల్లంపల్లి పట్టణానికి చెందిన చిన్నారులు బింగి ధన్విశ్రీ, బింగి శ్రీక్షితలు విశేష ప్రతిభ కనబరిచి 'శ్రీ చక్రి పద్మ' పురస్కారాన్ని అందుకున్నారు. భువనగిరి జిల్లా శ్రీ స్వర్ణగిరి వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో స్నేహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన భరతనాట్య కార్యక్రమంలో వారు పాల్గొని తమ నృత్య ప్రతిభను ప్రదర్శించారు.

బింగి నరేష్--సుస్మిత దంపతుల కుమార్తెలైన ధన్విశ్రీ, శ్రీక్షితలు గతంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలోనూ భరతనాట్య ప్రదర్శనతో విశేష ప్రశంసలు అందుకున్నారు. తాజాగా 'శ్రీ చక్రి పద్మ' పురస్కారం అందుకోవడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. చిన్నారుల ప్రతిభను పలువురు అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# తొర్రూరు మండలంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ..

**-అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వలక్ష్యం**

**- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 24(విజన్ ఆంధ్ర ) : తొర్రూరు మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమ పాలన అందిస్తోందని పేర్కొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా పారదర్శకంగా ప్రజలకు నిత్యావసర సరుకులు అందడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు మరింత సులభతరం అవుతుందన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమా రజిని రాజశేఖర్, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యురాలు పంజా కల్పన, వార్డు కౌన్సిలర్లు ముద్దసాని సురేష్, వివిధ గ్రామ సర్పంచులు, మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ మరియు మండల అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పశువుల దొడ్డి కూల్చివేతపై రైతుల ఆవేదన

**- పంటలు వేసిన తర్వాత పశువులను ఎక్కడ కట్టాలి..?**

**- అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపణ**



బెల్లంపల్లి, ఆగస్టు 24 విజన్ ఆంధ్ర : పంటలు వేసిన తర్వాత పశువులను ఉంచేందుకు ఉపయోగపడుతున్న బంజరు దొడ్డిని కూల్చివేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బట్వాన్‌పల్లి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. బెల్లంపల్లి మండలం బట్వాన్‌పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పశువుల బంజరు దొడ్డిని నూతనంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు సభ్యులు ఎలాంటి అనుమతులు లేకుండా కూల్చివేశారని గ్రామస్తులు ఆరోపించారు. పంటలు వేసిన సమయంలో ఆవులు, ఇతర పశువులను బయటకు వదిలితే అవి ఇతర రైతుల పొలాల్లోకి వెళ్లి పంటలను మేసే ప్రమాదం ఉందన్నారు. దీంతో పంటలకు నష్టం వాటిల్లడంతో పాటు పశువుల యజమానులు, రైతుల మధ్య గొడవలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. గతంలో పశువులను బంజరు దొడ్డిలో ఉంచుకునే సౌకర్యం ఉండేదని, ప్రస్తుతం దానిని కూల్చివేయడంతో పశువులను ఎక్కడ కట్టాలో తెలియక ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. బంజరు దొడ్డి కూల్చివేతపై ప్రశ్నించగా తమ ఇష్టమంటూ సమాధానం ఇచ్చారని గ్రామస్తులు ఆరోపించారు. ప్రజల అవసరాలకు ఉపయోగపడే దొడ్డిని కూల్చివేసే ముందు గ్రామస్తులకు సమాచారం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ విషయంపై డీపీవో, ఎంపీడీవో అధికారులకు ఇప్పటికే ఫిర్యాదు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని గ్రామస్తులు తెలిపారు. దీంతో జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. పశువుల దొడ్డిని వెంటనే పునర్నిర్మించాలని, కూల్చివేతపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు.

# పాలిటెక్నిక్ కళాశాలల బంద్‌కు ఏబీవీపీ పిలుపు

**- ఈ నెల 25న రాష్ట్రవ్యాప్త బంద్: ఏబీవీపీ టెక్నికల్ సెల్ రాష్ట్ర కో-కన్వీనర్ హర్షిత్**

బెల్లంపల్లి, ఆగస్టు 24 విజన్ ఆంధ్ర: పాలిటెక్నిక్ విద్యను ప్రభావితం చేసేలా ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 97ను వ్యతిరేకిస్తూ ఈ నెల 25న రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ కళాశాలల బంద్‌కు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) పిలుపునిచ్చిందని ఏబీవీపీ టెక్నికల్ సెల్ రాష్ట్ర కో-కన్వీనర్ కుడికాల హర్షిత్ తెలిపారు. విద్యార్థులు, అధ్యాపకులు, ఇతర భాగస్వామ్య వర్గాలతో తగిన సంప్రదింపులు జరపకుండా ప్రభుత్వం ప్రతిపాదించిన శక్తి విధానాన్ని ఏబీవీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు.

ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం జీఓఎంఎస్ నంబర్ 97 ద్వారా కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీ శాఖ పేరును 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కిల్ హ్యూమన్ క్యాపిటల్ అండ్ నాలెడ్జ్ ట్రైనింగ్ ఇనిషియేటివ్స్ (శానాశాఖ×)'గా మార్చిందన్నారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ఐటీఐలు, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు (ఏటీసీలు), పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ (వైఐఎస్‌యూ) పరిధిలోకి తీసుకురావాలని ప్రతిపాదించారని తెలిపారు.

ఇలాంటి పునర్వ్యవస్థీకరణను ఎలాంటి సమగ్ర సంప్రదింపులు, స్పష్టత లేకుండా అమలు చేస్తే విద్యార్థుల విద్యా గుర్తింపు, సంస్థల స్వయం ప్రతిపత్తి, మౌలిక వసతులు, పాఠ్య ప్రణాళిక, ప్రవేశాలు, పరీక్షల విధానం, భవిష్యత్ విద్యా, ఉద్యోగ అవకాశాలపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక శాఖ పరిధిలోని ఐటీఐలు, ఏటీసీలను, ఏఐసీటీఈ నిబంధనల ప్రకారం కొనసాగుతున్న పాలిటెక్నిక్‌లను ఒకే వ్యవస్థలోకి ఎలా తీసుకొస్తారని ప్రశ్నించారు.

దశాబ్దాలుగా విజయవంతంగా కొనసాగుతున్న పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను వైఐఎస్‌యూ పరిధిలోకి తీసుకురావడంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు ఈసెట్ ద్వారా ఇంజినీరింగ్‌లో లేటరల్ ఎంట్రీ అవకాశాలు కొనసాగుతాయా? ఉన్నత విద్యకు ఎలాంటి ఇబ్బందులు ఉండవా? అనే అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు.

పాలిటెక్నిక్ విద్యార్థులను భవిష్యత్తులో ఇంజినీరింగ్ విద్యకు దూరం చేసి, కేవలం నైపుణ్య శిక్షణకు పరిమితం చేసే ప్రయత్నం జరుగుతోందని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని హర్షిత్ పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి విద్యా ప్రయోజనాల విషయంలోనూ విద్యార్థుల్లో అనుమానాలు నెలకొన్నాయని తెలిపారు.



ప్రభుత్వ నిర్ణయం విద్యార్థులు, అధ్యాపకులకు ప్రయోజనం చేకూర్చేదైతే వారిలో ఇంతటి ఆందోళన ఎందుకు నెలకొందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ అంశంపై సమీక్ష నిర్వహించి విద్యార్థులు, అధ్యాపకుల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాలని కోరారు.

పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించడంతో పాటు జీవో నంబర్ 97పై పునరాలోచన చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 25న రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ కళాశాలల బంద్‌ను విజయవంతం చేయాలని ఏబీవీపీ పిలుపునిచ్చింది.

# అరుదైన గరుడాంజనేయ క్షేత్ర అభివృద్ధికి చర్యలు చేపట్టాలి

**- మహిమాన్విత చింతగుట్ట గరుడా ఆంజనేయ క్షేత్రాన్ని అభివృద్ధి చేయండి**

**-వేద పండితులు రామాదాశి శ్రీపాదశర్మ**

నంగునూరు ఆగస్టు 24 విజన్ ఆంధ్ర : హనుమాన్, గరుత్మంతుని విగ్రహాలు ఒకే రాతిపై వెలసిన మహిమాన్వితమైన చింతగుట్టు హనుమాన్ దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని వేద పండితులు రామాదాశి శ్రీపాదశర్మ ఆలయ కమిటీ చైర్మన్ రవీంద్రప్రసాద్ కు సూచించారు. నంగునూరు మండలం తిమ్మాయపల్లి, కోనాయిపల్లి, కొండపాక మండలంలోని బందారం మూడు గ్రామాల శివారులో ని పురాతనమైన గరుడాంజనేయ దేవాలయాన్ని సోమవారం శ్రీపాదశర్మ సందర్శించారు. ఆలయ సమీపంలోని బండపై వెలసిన పాద గుర్తులు, స్వామి వారి విగ్రహాలు, 74 అడుగుల గరుడ, హనుమాన్, నరసింహస్వామి విగ్రహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగమశాస్త్రం ప్రకారం సుమారుగా రెండు వేల సంవత్సరాల కిందట మహానీయులు ఈప్రాంతంలో తపస్సు చేసినట్లుగా తెలుస్తోందన్నారు. చింతచెట్టు కింద స్వామివారు వెలవడంతో చింతగుట్టు హనుమాన్ గా పేరు వచ్చిందని, ఎంతో పవిత్రమైన ఈఆలయానికి ఘన చరిత్ర ఉందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా వెలసిన పురాతన ఆలయ చరిత్రను పరిశీలించి వాస్తవాలు వెలికి తీయాలన్నారు. వేదమూర్థులు బ్రహ్మశ్రీ జంద్యాల రాజేశ్వరశాస్త్రి ఆదేశాను సారం అహోరాత్ర సర్ప సూక్త గరుడ మహసూక్త యాగం ఐదు రోజులపాటు సెప్టెంబర్ 3 నుండి 7 వ తేది వరకు ఐదు రోజుల దీక్ష స్వాముల సమక్షంలో నిర్వహిస్తామన్నారు.

# తొర్రూరు మండలంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**- అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు**

**- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

తొర్రూరు ఆగస్టు 24 : తొర్రూరు మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని,వివిధ,గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పాలకుర్తి శాసనసభ్యురాలు ,మామిడాల. యశస్విని రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి,మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్కార్డులను,అందజేస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమ పాలన అందిస్తోందని పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా పారదర్శకంగా ప్రజలకు నిత్యావసర సరుకులు అందడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు మరింతసులభతరం,అవుతుందన్నారు. అర్హాత ఉన్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందేలా,ప్రభుత్వంచర్యలు,తీసుకుంటోందని,ఎలాంటిఇబ్బందులు,ఉన్నావెంటనే,అధికారులదృష్టికి,తీసుకురావాలని,సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమా రజిని రాజశేఖర్, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యురాలు పంజా కల్పన, వార్డు కౌన్సిలర్లు ముద్దసాని సురేష్, వివిధ గ్రామ సర్పంచులు, మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ,నాయకులు, తహసిల్దార్ జి .శ్రీనివాస్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ వి.శ్యాం సుందర్ ,మరియు మండల అధికారులు, ప్రజాప్రతినిధులు , మండల ప్రజలు ,మరియు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.



# ఆర్ఎఫ్‌సీఎల్‌లో భద్రత గాలిలోనా !!



**- ప్రమాదాలపై కార్మికుల్లో ఆందోళన**

**- నాసిరకం మెటీరియల్‌తో ముప్పేనా?**

**- సాంకేతిక లోపాలపై అనుమానాలు**

**- మేనేజ్‌మెంట్ నిర్లక్ష్యమే కారణమా?**

**- విజిలెన్స్ విచారణకు సంఘాల డిమాండ్**

పెద్దపల్లి బ్యూరో చీఫ్, ఆగస్టు 22 (విజన్ ఆంధ్ర): ఉదయం ఇంటి గడప దాటేటప్పుడు భార్య కళ్లల్లో కనిపించే ఆశీర్వాదం, పిల్లల చిరునవ్వుల వీడ్కోలు.. డ్యూటీకి వెళ్లే ప్రతి కార్మికుడి గుండెకూ కొండంత బలం. కానీ రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్) మెయిన్ గేట్ దాటగానే, ఆ బలం కాస్తా అంతులేని భయంగా మారుతోంది. "సాయంత్రానికి సజీవంగా నా వాళ్ల దగ్గరకు చేరుతానా?" అన్న ఒకే ఒక్క భయానక ప్రశ్న ఇప్పుడు వందలాది కార్మికుల గుండెలను పిండేస్తోంది. కడుపు నింపాల్సిన కర్మాగారం.. ఊపిరి తీసే ఉరితాడవుతోందా అన్న చేదు నిజం కళ్లముందు కదలాడుతోంది.

ఒక్కసారి ప్రమాదం జరిగితే అది అనుకోని దుర్ఘటన అనుకోవచ్చు. కానీ నిత్యం ఏదో ఒక రూపంలో దూసుకొస్తున్న అమ్మోనియా లీకేజీలు, వెన్నులో వణుకు పుట్టించే స్టీమ్ బ్లాస్టలు, ఎప్పుడు మొరాయిస్తాయో తెలియని యంత్రాలు.. ఇవి కేవలం ప్రమాదాలు కావు, నిలువెత్తు నిర్లక్ష్యానికి నిదర్శనాలు. అత్యంత ప్రమాదకరమైన విష రసాయనాలతో చెలగాటమాడుతున్న వేళ, కార్మికుడి ప్రాణానికి రక్షణ కవచం కావాల్సిన భద్రతా వ్యవస్థలు ఎందుకు పనిచేయడం లేదు?

**లాభాల వేటలో నాసిరకం మెటీరియల్..!!**

**బలవుతున్నది సామాన్యుడి ప్రాణాలేనా?**

ప్లాంట్ మెయిన్ స్టోర్స్‌లోకి అడుగుపెడుతున్న స్పేర్ పార్ట్స్, మెషినరీ నాణ్యతపై ఇప్పుడు తీవ్రమైన అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కమీషన్ల కక్కుర్తితో నిబంధనలను తుంగలో తొక్కి నాసిరకం సామగ్రిని కొనుగోలు చేస్తున్నారా? కంపెనీ బ్యాలెన్స్ షీట్లలో లాభాలు పెంచుకునే క్రమంలో, కార్మికుడి ప్రాణాలను సున్నాగా మార్చేస్తున్నారా? ప్రమాదం జరిగాక ఇచ్చే నష్టపరిహారాలు ఆరిపోయిన దీపాలను వెలిగించలేవు.. తండ్రి లేని బిడ్డల కన్నీటిని తుడవలేవు. పరిశ్రమ నాలుగు గోడల మధ్యే కాదు, బయట ఉన్న ఊళ్లలోనూ ఎప్పుడు ఏం ముంచుకొస్తుందోనన్న భయాందోళనలు అలుముకున్నాయి.

**విజిలెన్స్ కొరడా ఝుళిపించాల్సిందే!!**

ఆర్ఎఫ్‌సీఎల్‌లో జరుగుతున్న వరుస దుర్ఘటనలపై తక్షణమే ఉన్నత స్థాయి నిష్పాక్షిక విజిలెన్స్ విచారణ జరగాలి. మెటీరియల్ సేకరణ, కొనుగోలు ప్రక్రియల నుంచి ప్లాంట్ నిర్వహణ (మెయింటెనెన్స్) వరకు ప్రతి ఫైలును క్షుణ్ణంగా తనిఖీ చేయాలి. ప్రాణాలతో చెలగాటమాడుతున్న అదృశ్య హస్తాలను వెలికితీసి, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.

**ఉత్పత్తి ఎంత ముఖ్యమో... భరోసా అంతే ముఖ్యం!!**

ఉత్పత్తి పెరగడం ఎంత ముఖ్యమో, దాన్ని సృష్టించే మనిషి ప్రాణం అంతకంటే విలువైందన్న స్పృహ మేనేజ్‌మెంట్‌కు ఉండాలి. కార్మికుడి చేతిలోని పనిముట్టు బతుకుదెరువు కావాలి తప్ప, అతడి సమాధి రాయి కారాదు. రేపటి ఉదయం ఆర్ఎఫ్‌సీఎల్ గేటులోకి వెళ్లే ప్రతి ఒక్కరికీ ప్రాణభయం లేని భరోసా దక్కాలి.

# బెల్లంపల్లిలో సబ్‌కోర్టు ఏర్పాటు చేయాలి

**మంచిర్యాల జిల్లా కేంద్రంలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలి**

బెల్లంపల్లి, ఆగస్టు 24 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లిలో సబ్‌కోర్టును ఏర్పాటు చేసి స్థానిక ప్రజలకు న్యాయసేవలను అందుబాటులోకి తీసుకురావాలని బెల్లంపల్లి పట్టణ అభివృద్ధి కమిటీ సభ్యుడు, సీనియర్ కాంగ్రెస్ బీసీ నాయకుడు, రేవంత్‌రెడ్డి సైన్యం సోషల్ మీడియా సెక్రటరీ కోలిపాక శ్రీనివాస్ కోరారు. సోమవారం బెల్లంపల్లి తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ ఐఏఎస్ మనోజ్‌కు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. 2016లో బెల్లంపల్లిలోని పాత ప్రభుత్వ అతిథి గృహంలో కోర్టు ఏర్పాట్లు జరిగినప్పటి నుంచి పట్టణంలో ప్రత్యేక కోర్టు భవనం అవసరం ఉందని న్యాయవాదులు, సామాజిక నాయకులు పలుమార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారని తెలిపారు. కన్నాల హైవే రోడ్డు వద్ద నూతన కోర్టు భవనం ఏర్పాటుకు చర్యలు తీసుకోవడంతో పాటు బెల్లంపల్లిలో సబ్‌కోర్టును ప్రారంభించి ప్రజలకు సత్వర న్యాయం అందేలా చూడాలని కోరారు. అదేవిధంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మంచిర్యాల జిల్లా వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోసం ప్రజలు హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందని, జిల్లా కేంద్రంలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తే ఉత్తర తెలంగాణ ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు.

ఈ అంశంపై మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూరు బార్ అసోసియేషన్లు, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు, బెల్లంపల్లి ఎమ్మెల్యే, మాజీ మంత్రి గడ్డం వినోద్, రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రత్యేక చొరవ తీసుకోవాలని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. బెల్లంపల్లిలో సబ్‌కోర్టు, మంచిర్యాల జిల్లా కేంద్రంలో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# మండల ప్రజావాణిలో ఐదు దరఖాస్తులు

మందమర్రి, ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర ) : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఐదు దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో రాజేశ్వర్ తెలిపారు. ఎమ్మార్వో సతీష్ కుమార్ తో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. రెవెన్యూ,మున్సిపల్,ఆర్ అండ్ బి,పంచాయతీ విభాగాలకు చెందిన సమస్యలపై ఐదు దరఖాస్తులు వచ్చాయన్నారు. దరఖాస్తులను పరిశీలించి చర్యలు తీసుకుంటామని అర్జీదారులకు తెలిపారు.

# పెద్దవేడు గ్రామంలో అక్రమ నిర్మాణాలపై ఆర్డీవోకు వినతి పత్రం

షాబాద్, ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర): షాబాద్ మండలంలోని పెద్దవేడు గ్రామంలోని రోడ్డుకు ఆనుకుని ఉన్న జగాల భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారంటూ గ్రామస్థులు చేవెళ్ల ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. గ్రామంలోని సర్వే నంబర్లు 2, 4, 5, 6, 7లోని స్థలాల్లో కొందరు వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా రేకుల షెడ్లు ఏర్పాటు చేసి, సుమారు 200 నుంచి 300 మంది నివసించే విధంగా నిర్మాణాలు చేపడుతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ విషయంపై ఇప్పటికే గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఆర్ డి ఓ పార్థ సింహా రెడ్డి,తహసీల్దార్ అన్వర్, ఎంపీడీఓ అపర్ణ,ఇతర అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదని వారు ఆరోపించారు. నిర్మాణాలకు గ్రామ పంచాయతీ లేదా సంబంధిత అధికారుల అనుమతులు లేవని తెలిపారు. అంతేకాకుండా గ్రామానికి ఆనుకుని ఉన్న భూముల్లో వ్యక్తిగత అవసరాల కోసం దారులు వదలకుండా ఆక్రమణలు జరుగుతున్నాయని, దీంతో భవిష్యత్తులో స్థానిక ప్రజలకు రాకపోకలు, ఇతర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేసి, స్థలాలను పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆర్డీవోను వినతిపత్రం ద్వారా కోరారు.